


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు 11


శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్

# రోడ్డు విస్తరణకు శ్రీకారం

**ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ.45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి సుధీర్ బాబు గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,రాగం నాగేందర్ యాదవ్,డీసీ మోహన్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ప్రజా సౌకర్యార్థం రహదారి విస్తరణ చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావడం మా లక్ష్యం. ప్రజల సౌకర్యార్థం సమగ్ర ఏర్పాట్లు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం," అని పేర్కొన్నారు.ఆయన మరింత వివరించగా, "రోడ్డు విస్తరణ తో వాహనాల రద్దీ తగ్గి, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాదు, సమయం ఇంధన ఖర్చు కూడా తగ్గుతుంది. అలాగే, రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ప్రయాణం అందుబాటులో ఉంటుంది. చుట్టుపక్కల కాలనీలో నివసించే ప్రజలకు, వారికి ప్రయోజనకరమైన మార్గాలను కల్పించే దిశగా కృషి చేస్తాము." అని గాంధీ చెప్పారు. మిగతా 2లో

అంగరంగ వైభవంగా ప్రారంభం అయిన గోల్కొండ

# బోనాల ఉత్సవాలు

- అమ్మవారి ఘటాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు- డప్పు వాయిద్యాలు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్-రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్-కొండా సురేఖ
- గోల్కొండ కోట బోనాలకు తరలివచ్చిన భక్తజనం- భక్తులతో కిటకిటలాడిన గోల్కొండ కోట పరిసరాలు
- గోల్కొండ కోటలో వివిధ ప్రభుత్వ శాఖల తరపున భారీ ఏర్పాట్లు
- తెలంగాణ బోనాలు సంస్కృతి-ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి-రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోగల చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు గురువారంనుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని ఆలయ ట్రస్ట్‌బోర్డు తరపున అన్ని హంగులతో, మిగతా 2లో



# స్టాంప్ వాటర్ లైన్‌లో కలుస్తున్న డ్రైనేజీ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః స్టాంప్ వాటర్ లైన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్‌ను కలుపుతున్నారని మెగావత్ గోవర్ధన్ నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ బాతుల చెరువు కుమ్మరి కుంట నుంచి నిర్మించిన స్టాంప్ వాటర్ లైన్ జీ స్కూల్ నుంచి ప్రారంభమై ఆర్టీసీ మాజూర్, అంబేద్కర్ కాలనీ, సుధీర్ కుమార్ కాలనీ, భగత్ సింగ్ కాలనీ, ఆర్ నగర్ కాలనీ నుంచి పెద్ద అంబర్పేట్ చెరువు లోకి కలిపారని తెలిపారు. మిగతా 2లో

## స్టాండింగ్ కమిటీలో 22 అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం




నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 4వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 22 అంశాలు, 10 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా.ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, బాత జబీన్, మహాలక్ష్మి రమన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సి.ఎన్.రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు. మిగతా 2లో

# అంగరంగ వైభవంగా ప్రారంభం అయిన గోల్కొండ బోనాల ఉత్సవాలు







**మొదటిపేజీ తరువాయి...** అత్యంత వైభవంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ పరిసరాలన్ని విద్యుత్ దీపాలతో దేదీవ్యమానంగా తీర్చిదిద్దారు. గురువారం సాయంత్రం లంగర్‌హౌజ్ చౌరస్తావద్ద ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదికవద్ద అమ్మవారి విగ్రహానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్,రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,బోనాల ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభిం,ఇ,అనంతరం అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికవద్ద రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొని ప్రసంగిస్తూ

గోల్కొండ కోటలోగల శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి తొలి బోనాలతో రాష్ట్రంలో అమ్మవారి బోనాల సంబరాలు ప్రారంభం అయ్యావని,అమ్మవారి ఆశీర్వాదాలు తెలంగాణ రాష్ట్రంపై ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. గురువారం లంగర్‌హౌజ్ చౌరస్తావద్ద శ్రీ జగదాంబిక శ్రీమహంకాళి అమ్మవారి దేవస్థానం,గోల్కొండ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని హిందూ సేవా సమాజ్ తరపున ఏర్పాటు చేసిన అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఎం.పి. అనిల్‌కుమార్ యాదవ్, ఏమ్మెల్సీ బి. వెంకట్‌లతోకల్సి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గోల్కొండలోని అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలని, కొన్ని వందల సంవత్సరాలనుంచి జంట నగరాల్లో ప్రతి ఏటా వైభవపేతంగా బోనాల సాంప్రదాయం కొనసాగుతుందన్నారు. గొల్కొండ కోటలోని జగదాంబ అమ్మవారు చాలా మహిమగల తల్లిఅని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ.20కోట్లను ముందుగానే అందజేశారన్నారు. జగదాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలనిరాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలన్న తమ సంకల్పంతో పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత,ప్రాధాన్యత చరిత్ర ఉందని, జంట నగరాల్లో దారులన్ని గోల్కొండ వైపే ఉన్నాయని,ప్రజలు,భక్తులు భారీగా తండోపతండాలుగా వస్తున్నారని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆషాడ మాసంలో సంప్రదాయతరీతిలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పిండచం నా అదృష్టంగా భావిస్తున్నానని,రాష్ట్ర ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని,అమ్మవారికి సమర్పించే బోనాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్ల సంబంధిత అధికారులు చూడాలని ఆమె ఆదేశించారు. ప్రారంభంలో లంగర్‌హౌజ్ చౌరస్తావద్ద రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు తొలి బోనం ఏత్తుకుని పట్టు వస్త్రాలతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేకంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి. కమీషన్ చైర్మన్ నిరంజన్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజారామయ్యార్,కమీషనర్ వెంకట్రావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ ఎం.పి. వి. హనుమంతరావు,,ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు,సభ్యులు,ఆలయ ట్రస్ట్ బోర్డు ఈ.వో. సి. వసంత,ప్రజాప్రతినిధులు,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, తహసిల్దార్లు దండు అహల్య,సిరిప్రగడ జ్యోతి, ఎం. ప్రేమ్‌కుమార్ తదితరులతోపాటు విద్యుత్,బల్దియా, రెవెన్యూ,పోలీస్ శాఖ,ఆర్.అండ్ బి.,అగ్నిమాపక శాఖ, జలమండలి,సాంస్కృతిక శాఖ,దేవాదాయ శాఖ తదితర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 22 అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం



**మొదటిపేజీ తరువాయి...** జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్, అపూర్వ చౌహాన్, రవికిరణ్, వెంకన్న, సి సి పి శ్రీనివాస్, సి ఈ లు రత్నాకర్, భాస్కర్ రెడ్డి, కోటేశ్వర రావు, నిత్యానంద, అడిషనల్ కమిషనర్లు సత్యనారాయణ, సుభద్ర దేవి, నళిని పద్మావతి, గీతా రాధిక, సామ్రాట్ అశోక్, మంగతాయారు, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి రావు, వేణుగోపాల్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎజెండా అంశాలు:

1. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 4578 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎం సి ట్యాంక్ బండ్ బ్రాంచ్ ప్రాంగణం యొక్క లీజు వ్యవధిని (3) సంవత్సరాలు అంటే (28-04-2025 నుండి 27-04-2028 వరకు) పొడిగింపునకు కమిటీ ఆమోదం.
2. ఈ ఈ ఎస్ ఎల్ తో ఒప్పందం గడువు ముగింపు స్టాండింగ్ కమిటీ 01.05.2025 నాటి తీర్మానం నం.23 ప్రకారం, జిహెచ్ఎంసి%ఎ%ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఇప్పటికే ఉన్న డిఐసి విక్రేతలతో 2 నెలల పాటు లేదా కొత్త ఏజెన్సీని ఖరారు అయ్యే పని చేయుటకు నిర్ణయించనైనది. మరిన్ని కొన్ని ప్రతిపాదనల/ఆమోదం కోరనైనది. (వివరాలు లేకపోవడంతో అజెండా 03లోని అంశం నం.02 తీర్మానం నం.27 ద్వారా నిలిపివేయబడింది.) దీని ప్రకారం, ఏసి (ఎలక్ట్రికల్స్) 28.05.2025న ఎస్ సి సభ్యులు, గౌరవనీయులైన మేయర్, కమిషనర్‌లకు ప్రస్తుత ఈ ఈ ఎస్ ఎల్ మరియు కొత్తగా రూపొందించిన ప్రతిపాదన రెండింటిపై పద్ధతులు, పని పరిధి, భవిష్యత్తు టెండర్-ప్రాసెసింగ్ దశలను వివరించే ప్రజెంటేషన్‌తో వివరించారు. సమర్పించిన ఎంపికలపై తదుపరి ఆదేశాలు

(%అ%) మునుపటి ఒప్పందం ప్రకారం కొత్త నిబంధనలు మరియు షరతులపై ఎం /ఎస్ ,ఈఈ ఎస్ఎల్ తో కొత్త ఒప్పందం కుదుర్చుకోవాలా వద్దాబీ (లేదా) (%అఅ%) సమగ్ర ఆపరేషన్ మరియు నిర్వహణ ఒప్పందం కోసం కొత్త ఏజెన్సీ ఎంపిక కోసం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ టెండర్లను పిలవడం కొనసాగించాలా వద్దా అనేది నిర్ణయించబడింది. ఇందులో ఇప్పటికే ఉన్న ఎల్ఈడి వి వీధిలైట్లు మరియు సి సి ఎం ఎస్ బాక్సులను దశలవారీగా మార్చడం, అవసరమైన చోట కొత్త ఎల్ఈడి వీధిలైట్లను ఏర్పాటు చేయడం మరియు ఎల్ఈడి ఫిట్టింగ్‌లు, ఐ ఎల్ సి /సీసీఎంఎస్ ప్యానెల్‌లు, మీటర్ నుండి ఫిట్టింగ్‌లకు విద్యుత్ సరఫరా లైన్లు, పోల్ బాక్స్‌లు/కిటికీలు మరియు వాటి ఉపకరణాలు, ఎర్తింగ్ సిస్టమ్‌లు, స్తంభాలు,నిర్వహణతో సహా వీధి దీపాల మౌలిక సదుపాయాల పూర్తి నిర్వహణ.

3. సోమాజిగూడ సర్కిల్ సమీపంలోని ఫ్లైఓవర్ కింద 2800 చదరపు మీటర్ల స్థలంలో సుందరీకరణ, నిర్వహణను (3) సంవత్సరాల పాటు సి ఎస్ ఆర్ కింద మెస్సర్స్ మలబార్ రాయల్ డిజైన్స్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ ఏజెన్సీతో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.4. రూ.598.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే ఎల్బీనగర్ క్రాస్ రోడ్డు నుండి లింగోజిగూడ ప్రియదర్శిని పార్క్ ( సీఎం రోడ్) వరకు ఆర్ సి సి పైప్‌లైన్‌తో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణానికి పరిపాలనా అనుమతికి కమిటీ ఆమోదం.5. జిహెచ్ఎంసి ఆస్తులను సర్వే చేయడానికి ఈ.ఎస్.ఆర్.ఐ ఏజెన్సీ ద్వారా 150 మొబైల్ ఫీల్డ్ వర్కర్ ల ద్వారా జీహెచ్‌ఎంసీ యొక్క ఆస్తులు సర్వే/మ్యాపింగ్ చేయడానికి హెచ్ఎండిఏ ద్వారా %ూతీఛ+అం% ఏఆర్సి జిఐఎస్ లాగిన్‌లు - కొనుగోలు చేయుటకు హెచ్ఎండిఏ కమిషనర్, రూ.77,88,000 లు చెల్లించుటకు కమిటీ పరిపాలనా అనుమతికి ఆమోదం.

6. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ %ఎ% సంగారెడ్డి జిల్లా ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ ద్వారా 1,00,000 గృహాల నిర్మాణాలు 3 నెలల ట్రయల్ రన్, 9 నెలల ఆపరేషన్ నిర్వహణ ఛార్జీలతో సహా వివిధ 2 బిహెచ్కె హౌసింగ్ ప్రాజెక్టులలో మురుగునీటి శుద్ధి కర్మాగారాలు ( ఎస్టీపీలు ) నిర్మాణం టెండర్లు పిలిచి అట్టి పనులు ఎం/ఎస్ సూర్యోదయ ఇన్ఫ్రా ప్రాజెక్ట్సుకు అప్పగించబడ్డాయి.

## శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్

# రోడ్డు విస్తరణకు శ్రీకారం



**మొదటిపేజీ తరువాయి...** ప్రజలకు అనువైన మౌలిక వసతులు కూడా కల్పించాలని, ట్రాఫిక్ సమస్యలు తగ్గించడానికి, పలు మౌలిక నిర్మాణాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. "ఇటీవల జరిగిన ఫ్లై ఓవర్ లు, లింక్ రోడ్లు, అన్ని ప్రజలకు సహాయం చేయడానికి మాత్రమే. రోడ్డు నిర్మాణాలపై ఖర్చు చేసిన కోట్ల రూపాయల వలన, ప్రజల ప్రయాణాలు సులభంగా జరిగేలా చేయాలని మనదైన ప్రయత్నం," అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కై గతంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేసారని,సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడతామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్ఈ శ్రీ లక్ష్మీ, ఈఈ నామ్యా డీఈ హరీష్ బాబు ఏఈ శివ కృష్ణ యాదవ్ మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు నాయకులు , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాంప్ వాటర్ లైన్‌లో కలుస్తున్న డ్రైనేజీ

**మొదటిపేజీ తరువాయి...** ఈ స్టాం వాటర్ లైన్లు లో ఆర్టీసీ మజూర్ కాలనీవాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైనును కలుపుతున్నారని, దీంతోతో పైన ఇచ్చిన కాలనీవాసులకు రోగాలు సంభవిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాను కాలనీవాసులు, డివిజన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. వాటర్ వర్క్స్ మేనేజర్ రాజు, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డికి ఫోన్ చేసి తెలిపామని చెప్పారు. ఇప్పటికైనా కాలనీవాసులందరూ స్పందించి డ్రైనేజీ కల్పకుండా జాగ్రత్త పడాలని గోవర్ధన్ కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం: జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సహాయాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్ లో నివాసముంటున్న అమూల్య అనే లబ్ధిదారులకు చెక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు తాత్కాలిక ఆర్థిక భద్రతను అందించే శక్తివంతమైన సాధనం అని అన్నారు. మానవతా దృక్పథంతో ఈ సహాయం పొందిన ప్రతి కుటుంబానికి ఇది కొంత ఊరట ఇస్తుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లా సంజీవ్ రెడ్డి, వీరమల్ల వీరేందర్ గౌడ్, తిరుపతి, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, మానేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, ప్రభాకర్ గౌడ్, రేణుక, సరస్వతి, కవిత, శంకర్ గౌడ్, నవీన్, అశోక్ గౌడ్, భాషిపాక యాదగిరి, దొంతి శేఖర్, పరుశురాములు, డాన్ వెంకటేష్, సింహా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్



హైదరాబాద్,మేజర్ న్యూస్: నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని డాక్టర్ చంటి ముదిరాజ్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం హైదరాబాద్ బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరినీ మంత్రి ఆప్యాయంగా, సాదరంగా ఆహ్వానించి సభ్యులను శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తు,అన్ని వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేస్తా అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యారా కార్తీక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్, ముచ్చర్ల మల్లేష్, పందుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపనులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చిక్కడపల్లిలోని అరుంధతి నగర్ బస్తీ లో మొదలైన సీసీరోడ్ల అభివృద్ధి పనులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని పర్యవేక్షించారు.

## తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2025 రెండవ రోజు

**-తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2025లో రసవత్తర పోటీలు**

**- వేదికలు : సికింద్రాబాద్ క్లబ్ & హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్**



హైదరాబాద్,మేజర్ న్యూస్: తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2025 రెండవ రోజు పోటీలు సికింద్రాబాద్ క్లబ్ మరియు హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. అగ్రశ్రేణి ఆటగాళ్లు తమ ప్రావీణ్యాన్ని చూపించగా, యువ ప్రతి భావంతుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాయి. రెండు వేదికలలో కూడిన మ్యాచ్‌లు టెన్షన్‌తో నిండి పోయి, టోర్నమెంట్‌కు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. టోర్నీలో భాగంగా అత్యుత్తమ ఆటతీరు, పట్టు, పట్టుదలతో కూడిన ప్రదర్శనలతో స్క్వాష్‌కు తెలంగాణలో పెరుగుతున్న ఆదరణ స్పష్టమైంది. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఆటగాళ్లు మరియు అభిమానుల సమక్షంలో పోటీలు మరింత ఉత్కంఠను కలిగించాయి.

## బోస్టన్ సైట్ బోర్డు సభ్యుడిగా రామం ఆత్మకూరి నియామకం

**ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు గౌరవం**



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్ రామం ఆత్మకూరి బోస్టన్ సైట్ బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. బోస్టన్ సైట్ అధ్యక్షురాలు సారా యోస్ట్, రామం వ్యూహాత్మక నాయకత్వం ఆరోగ్య సంరక్షణలో గ్లోబల్ దృష్టిని, స్పెషాలిటీ లెన్స్‌ల వినియోగాన్ని వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. రామం ఈ గౌరవాన్ని ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సేవలకు చిహ్నంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2015లో ఎల్‌వీ ప్రసాద్‌లో చేరిన రామం, 2016–2019 మధ్య ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌గా కీలక పాత్ర పోషించారు. కార్పొరేట్ రంగంలో బహుళజాతి సంస్థల గ్లోబల్ డెలివరీ కేంద్రాలను నడిపించిన ఆయన, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో అనేక అవార్డులు గెలుచుకున్నారు. బోస్టన్ సైట్, కార్నియా చికిత్స, స్క్లెరల్ లెన్స్ డిజైన్‌లో పరిశోధనలకు నిబద్ధమైన లాభాపేక్ష లేని సంస్థ. ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, 1987 నుంచి 2.4 కోట్లకు పైగా కంటి సంరక్షణ సేవలను అందించింది, వీటిలో 50% ఉచితం

## పేదలపై విద్యుత్ అధికారుల జులుం

**- అధికారుల తీరు మారకపోతే ఉద్యమం - టిడిపి నేత మధుకర్ యాదవ్ హెచ్చరిక**



చార్మినార్, మేజర్ న్యూస్: పాత బస్తి పరిధిలోని పేద హిందూ వర్గ ప్రజలపై విద్యుత్ బకాయిల పేరుతో విద్యుత్ అధికారులు జులుం ప్రదర్శిస్తున్నారని టిడిపి సీనియర్ నేత బీసీ నాయకులు మధుకర్ యాదవ్ విమర్శించారు. రెండు మూడు వేల బకాయిలు ఉంటేనే వాటికోసం పేదలపై విద్యుత్ శాఖ ఏఈ రాములు ఏడి మక్బుల్ జులుం ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇలాంటి బకాయిలు వేరే వర్గానికి చెందిన ప్రజలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ వారిని వదిలేసి కేవలం హిందూ వర్గ ప్రజలనే విద్యుత్ అధికారులు టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. పాతబస్తీలోని పురానాపూల్, హార్దివాడ, హుస్సేనీ ఆలం పరిధిలోని హిందూ వర్గ ప్రజలను విద్యుత్ అధికారులు టార్గెట్ చేస్తున్నారన్నారు. ఇలాంటి బకాయిలనే చెల్లించాల్సిన ఉప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల కు భయపడి ఓ వర్గ ప్రజానికానీ చూసి చూడకుండా వదిలేస్తున్నారని ఆయన విమర్శించారు. హిందువులలో కూడా చిరు వ్యాపారులు పూల వ్యాపారం చిన్న చిన్న పనులు చేసుకుని పేదలే ఉన్నారని, బకాయిల పేరిట వీరిని విద్యుత్ అధికారులు వేధిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. విద్యుత్ అధికారులు తీరు మారకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# నిర్మాణ అవసరాలను బట్టి సరైన స్టీల్ గ్రేడ్స్ వాడాలి

**ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు**







హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): స్టీల్ వాడకం మనిషి నిత్య జీవితంలో ఒక భాగమైపోయింది. స్వంత ఇల్లు నిర్మించడనుంచి, ఆకాశమంత ఎత్తయిన భవనాలు, వాణిజ్య సముదాయాలు, వంతెనలు, భారీ బరువున్న కంటైనర్లు, లక్షలాది వాహనాల భారం తట్టుకునే రహదారులు, సముద్రపు టన్నెల్స్, బ్రిడ్జిల వరకు స్టీల్ వాడకమే ఆధారంగా ఉంది. ఇవన్నీ ఇంజినీరింగ్ అద్భుతాలు. అయితే, ఈ నిర్మాణాల్లో నాణ్యమైన, అవసరానికి తగ్గ సూపర్ గ్రేడ్ స్టీల్‌ను వాడినపుడే భూకంపాలు వంటి సహజప్రమాదాల్లో కూడా నష్టం తగ్గించగలుగుతాం," అని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (%జుూఱ%), గచ్చిబౌలి డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు తెలిపారు. 'డిజైన్ ఆఫ్ స్టీల్ స్ట్రక్చర్స్ విత్ లేటెస్ట్ ఇండియన్ కోడ్స్' అనే అంశంపై గురువారం కాలేజీలోని కన్వెన్షన్ సెంటర్ సెమినార్ హాల్‌లో జరిగిన వర్క్‌షాప్‌ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. రామేశ్వర్ రావు మాట్లాడుతూ, "నిర్మాణ రంగంలో ఉపయోగించే బీమ్‌లు, కాలమ్‌లు, కనెక్షన్లు, ఫైపులు తదితరాలు అన్నీ ఐ.ఎస్. (%ూ%) స్టాండర్డ్స్ ప్రకారం మాత్రమే రూపకల్పన చేయాలి. నాణ్యతపై రాజీ పడకుండా, అవసరానికి అనుగుణంగా సరైన గ్రేడ్ స్టీల్‌ను ఎంపిక చేయడం అత్యంత అవసరం," అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని %జుూజ×%లోని సివిల్ %ం% ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ డివిజన్ నిర్వహించింది. నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థల ఇంజనీర్లు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. మహీంద్రా యూనివర్సిటీకి చెందిన డా. అతుల్లా ఖాన్ మాట్లాడుతూ, "స్టీల్‌కు అనేక గ్రేడ్స్ ఉన్నాయి. నిర్మాణ రకం ఆధారంగా వాటిని ఎంపిక చేయాలి. అధిక గాలులు, భారీ వర్షాల వల్ల కలిగే నీటి ప్రవాహాలు, తుఫానులు, సునామీలు, భూకంపాలను తట్టుకునేలా ప్రత్యేక స్టీల్ గ్రేడ్స్‌ను వాడాలి" అని చెప్పారు. శ్రీ %మీ% – దేవశ్రీ ఇస్పాత్ సంస్థ మార్కెటింగ్ హెడ్ శ్రీ రాజీవ్ బిష్త్ మాట్లాడుతూ, "స్టీల్ డిజైన్‌లో డెడ్ లోడ్, లైవ్ లోడ్, విండ్ లోడ్, సీస్మిక్ లోడ్ వంటి వివిధ కోడ్స్‌ను అనుసరించాల్సి ఉంటుంది. నిర్మాణ అవసరాలను బట్టి తగిన కోడ్‌కు అనుగుణంగా స్టీల్ వాడాలి" అని సూచించారు. కిర్బీ బిల్డింగ్స్ సిస్టమ్ తరఫున డాక్టర్ జి. పద్మజ "డిజైన్ ఆఫ్ స్టీల్ స్ట్రక్చర్స్" అంశంపై వివరంగా బోధించారు. ఈ కార్యక్రమంలో సివిల్ %ం% ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ డా. ఆర్. వెంకట్ రెడ్డి, కోర్స్ కో-ఆర్డినేటర్ సి.హెచ్. తిలక్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి ఎం. సునీత తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్-కజకిస్తాన్ సంబంధాల బలోపేతానికి కృషి

**నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు**



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ న్యూఢిల్లీలో భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి అజామత్ యేస్కరాయేవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాయబారికి నియామక శుభాకాంక్షలు తెలిపిన నవాబ్, ఇటీవల అస్తానా పర్యటనలో జరిగిన చర్చల వివరాలను పంచుకున్నారు. భారత్–కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పర్యాటకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగాల్లో సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ హైదరాబాద్–అల్మాటీ మధ్య ప్రత్యక్ష విమాన సేవల ప్రారంభం కోసం ప్రతిపాదనలు సమర్పించారు. ఈ సేవలు రెండు దేశాల మధ్య విమాన రవాణా, వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి, హైదరాబాద్‌లోని ప్రపంచ స్థాయి వైద్య సేవలు కజకిస్తాన్ పౌరులకు సులభంగా అందుబాటులోకి వస్తే మెడికల్ టూరిజం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్ వైద్య సేవలపై అనేక దేశాల రోగులు విశ్వాసం కలిగి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. అలాగే, ప్రత్యక్ష విమాన సౌకర్యం ద్వారా ఎగుమతులు, దిగుమతులు సులభతరం కావడంతో వాణిజ్య సంబంధాలు బలపడతాయని, ఆర్థిక వృద్ధికి ఊతమిస్తాయని నవాబ్ వివరించారు. భారతీయ హాస్పిటల్స్, హోటళ్లు, టెక్నాలజీ, ఔషధ సంస్థలు కజకిస్తాన్‌లో తమ సేవలను విస్తరించే అవకాశాలను ఆయన హైలైట్ చేశారు. అదేవిధంగా, కజకిస్తాన్‌లోని ఖనిజ వనరుల రంగంలో భారతీయ మైనింగ్ సంస్థలకు పెట్టుబడులు, భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని సూచించారు. నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కృషిని ప్రశంసించిన రాయబారి అజామత్ యేస్కరాయేవ్, సంబంధిత అధికారులతో చర్చలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భారత్–కజకిస్తాన్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చేసిన కృషికి గుర్తింపుగా, నవాబ్‌కు 'డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు' ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాయబారిని హైదరాబాద్ పర్యటనకు ఆహ్వానించారు.

IN THE COURT THE HON'BLE II nd ADDL SENIOUR CIVIL JUDGE COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT:: KUSHAIGUDA
O.S.No 428 OF 2025

Between:
1 Smt.Naragani. Lakshmi W/o. Late N. Nageshwar Rao, Aged about 63 years, Occ: House wife, R/o EWS-314, Prashanth Nagar, Near MahaLaxmi Temple, Malkajgiri, Hyderabad , Telangana. 500040
2. Smt.Puli Usha Rani D /o. Late N. Nageshwar Rao, W/o Sri. P.Shivakumar, Aged about 48 years, Occ: House wife , R/o H.No. 16-186, Green rich Avenue, Badangpet Vilage , Saroornagar Mandal, R.R.District , Telangana.500058
3. Smt Veeranki Vani D/o. Late N. Nageshwar Rao, W/o Sri.V. Venkateswar Rao, Aged about 50 years, Occ: House wife, R/o. H.No9-60/5 S.V Nagar, Behind petrol bunk, Nagaram Village, Keesara Mandal, Medchal Malkajgiri District, Telangana 500083. ...Plaintiffs
And
1. Tahasildar Malkajgiri, Medchal-Malkajgiri District
2. All Concern ... Defendants

that the plaintiffs are filed to the above Suit for Succession Certificate and the Plaintiffs are the Legal Heirs of Diseased Late Naragani Nageshwar Rao , S/o Late N. Potharaju, died on 08-03-2016, if any Person/s is/are Claiming to be the Legal Heirs of Diseased, or, having any Objection in Any Granting the said relief and approach to the above said Court, either in Person or through Advocate at 10-30 A.M. on 01-08-2025 and file your Objections/Contentions with Documentary Proof, failing which the matter will be heard and decided ex-party.

// BY COURT ORDER//
Talla Ajay Kumar Goud, M.A., LL.M., Advocate
H.No.1-101/B, Kushaiguda, Hyderabad, Pin No.500062, Ph No.9440143817
Counsel for the Plaintiffs

# కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో ఆధునిక ఐ కేర్ సెంటర్ ప్రారంభం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ బేగంపేట్ లో ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన ఐ కేర్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ వి గురవారెడ్డి, చీఫ్ ప్రసూతి, గైనకాలజిస్ట్ డాక్టర్ ఏ భవాని, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ అత్తమాలజీ డాక్టర్ ఎస్ టి ఎస్ పృధు వ్యాస్ ల నేతృత్వంలో ఈ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ వీ గురవరెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల వైద్య సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే సంకల్పంతోనే ఆధునిక వైద్య సేవలతో కూడిన ఐ కేర్ సెంటర్ ను కిమ్సైన్ హాస్పిటల్ బేగంపేటలో ప్రారంభించినట్లు తెలిపారు.

కంటికి సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కార్నియా క్యాట్రాక్ట్ రెటీనా గ్లూకోమా వంటి విభాగాలకు చెందిన ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ అత్తమాలజీ డాక్టర్ ఎస్ టి ఎస్ పృధు వ్యాస్ తెలిపారు. చంటి పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. నొప్పి బాధ తెలియకుండా నిర్వహించే స్కానింగ్ పరీక్షలు, చూపుకోల్పోకుండా ముందుగానే కనిపెట్టే టెక్నాలజీ, డయాబెటిస్ రెటినోపతిని మొదటి దశలోనే కనిపెట్టి తగిన చికిత్స ఇవ్వడం ద్వారా చూపును నిలబెట్టడం, చిన్నపిల్లల్లో ముఖ్యంగా అంధత్వాన్ని అరికట్టేందుకు అవసరమైన ఆధునిక పరికరాలు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, పిల్లలు మన ఫ్యూచర్ జనరేషన్ కాబట్టి మయోపియా మాస్టర్ అనే ఆధునిక టెక్నాలజీని కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా మొదటి దశలోనే 100% కచ్చితంగా పరిస్థితిని అంచనా వేసి అందుకు తగ్గట్లుగా సరైన చికిత్స, సరైన సమయంలో ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది అన్నారు. తద్వారా 18 సంవత్సరాలు దాటిన తర్వాత చూపు కోల్పోవడం అనేది ఉండదన్నారు. క్యాట్రాక్ట్ లో ఆధునిక టెక్నాలజీ ద్వారా ఆపరేషన్ అయిన తర్వాత కళ్లద్దాలు పెట్టుకునే అవసరం లేకుండా లెన్స్ ఇంప్లాంట్ పద్ధతి అందుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఈ ఓ ఓ సుధాకర్ జాదవ్ మాట్లాడుతూ కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ లో ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజీని అందిపిచ్చుకుంటూ వైద్య సేవలు అందిస్తోందని, ఈ కోవలోనే ఐ కేర్ సెంటర్ ను అన్ని రకాల వైద్య సేవలతో ప్రారంభించామని తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆప్తమాలజిస్టులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ విష్ణు ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య నగర్ కాలనీలో అభివృద్ధి పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతం ఆదిత్య నగర్ కాలనీలో రూ.22 లక్షలతో సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డును త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు





నిర్మించాలని గుత్తేందారులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పి.కృష్ణ, పి.రాజేందర్ ప్రసాద్, మురళీధర్ రెడ్డి, భిక్షపతి, రామకృష్ణ, చంద్ర శేఖర్, వెంకటేష్, బలరామ్, శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్టీజ్ గ్రూప్ ది ప్రెస్టీజ్ సిటీలో “ది ప్రెస్టీజ్ హోమ్ ఫెస్ట్”ను ఆవిష్కరించింది



హైదరాబాద్,మేజర్ న్యూస్ః గృహ కొనుగోలు అనుభవాన్ని పునర్నిర్మించడానికి ఏర్పాటు చేసిన ఒక మైలురాయి చొరవలో, భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, ఆరాధించబడే రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన ప్రెస్టీజ్ గ్రూప్, రాజేంద్ర నగర్‌లోని ది ప్రెస్టీజ్ సిటీలో “ది ప్రెస్టీజ్ హోమ్ ఫెస్ట్”ను ప్రారంభించింది. ఈ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న, వారం రోజుల పాటు జరిగే ఫెస్ట్ హైదరాబాద్‌లో ప్రెస్టీజ్ కొనసాగుతున్న అన్ని నివాస ప్రాజెక్టులను ఒకే తాటిపైకి తెస్తుంది, ఇది ఆశావహులైన గృహయజమానులకు, పెట్టుబడిదారులకు సమగ్రమైన, లీనమయ్యే అనుభవాన్ని సృష్టిస్తుంది.హోమ్ ఫెస్ట్‌ను హైదరాబాద్‌లోని సేల్స్ హెడ్ వందన శ్రీవాత్సవ సాంప్రదాయ దీపం వెలిగించే వేడుకతో ప్రారంభించారు, ఇది త్వరగా నగర రియల్ ఎస్టేట్ క్యాలెండర్‌లో గుర్తించదగిన తేదీగా మారుతున్న ఒక కార్యక్రమానికి ఉత్సాహభరితమైన ప్రారంభాన్ని సూచిస్తుంది. గృహ కొనుగోలును మరింత సజావుగా, సమాచారంతో రూపొందించడానికి రూపొందించబడిన ది ప్రెస్టీజ్ హోమ్ ఫెస్ట్ ఈ క్రింది వాటిని అందిస్తుంది. కొనసాగుతున్న అన్ని ప్రెస్టీజ్ ప్రాజెక్టుల క్యూరేటెడ్ షోకేస్ వ్యక్తిగతీకరించిన సైట్ పర్యటనలు, నిపుణుల సంప్రదింపులు ప్రత్యేకమైన ఫెస్ట్-టైమ్ లాంచ్ ఆఫర్లు, సౌకర్యవంతమైన చెల్లింపు ప్రణాళికలు ప్రీమియం అపార్ట్‌మెంట్ల నుండి లగ్జరీ విల్లాల వరకు ఇళ్లను అన్వేషించడానికి సింగిల్-విండో గమ్యస్థానం. జూన్ 14 నుండి జూన్ 29, 2025 వరకు నడుస్తున్న ఈ కార్యక్రమం ఇప్పటికే పెట్టుబడిదారులు మరియు తుది-వినియోగదారుల నుండి బలమైన ఆసక్తిని సృష్టించింది, ఇది హైదరాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ లివింగ్, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న కమ్యూనిటీలకు పెరుగుతున్న డిమాండ్‌ను నొక్కి చెబుతుంది.ఈ చొరవతో, ప్రెస్టీజ్ గ్రూప్ ఆవిష్కరణ, పారదర్శకత, కస్టమర్-కేంద్రీకృతతకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది – దాని వారసత్వాన్ని నిర్వచించే విలువలు.

## ‘ఉద్యమకారుల సంక్షేమంకోసం ప్రభుత్వం ముందుకు రావాలి’



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాల్గొన్న తొలి,మలి ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రజాగాయని విమల, తెలంగాణ సాంస్కృతక సారథి వెన్నల గద్దర్, సీపీఐ నేత అజీజ్‌పాష,హైకోర్టు మాజీ జస్టిస్ చంద్రకుమార్,శ్రీహరి,హరీత్ రుడా, ప్రొ.ననుమాస స్వామి(తెలంగాణ తొలి ఉద్యమ వాగ్గేయకారుడు), మన్నారం నాగరాజు,చిన్నరాములు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం తెలంగాణఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తక్షణమే కార్యచరణమొదలు పెట్టాలని నేతలు పిలిపునిచ్చారు.గత ప్రభుత్వం తప్పిదాలను పదే పదే వల్లెవేయడం గాక తాము ఏం చేస్తున్నామో సీఎం రేవంత్‌రెడ్డి చేసి చూపాలని కోరారు.

# మంగళాభట్ నాట్య సేవలు అజరామరం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : కథక్ నాట్యంలో జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ నాట్య గురు, నర్తకీమణి మంగళాభట్ అని ప్రముఖులు కొనియాడారు. ఆమె సేవలు చిరస్మరణీయం, అజరామరం అని స్మరించుకున్నారు. గురువారం హోటల్ గ్రీన్ పార్క్ లో ఆకృతి కథక్ కళాకేంద్రం వ్యవస్థాపకురాలు మంగళాభట్ సంస్మరణ, సమారాధన కార్యక్రమం జరిగింది. విచార వదనాలతో ఆమె స్నేహితులు, శిష్యులు పాల్గొని ఆమె జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ సీనియర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జి.కిషన్ రావు మాట్లాడుతూ.. ఎంతో అంకితభావంతో కథక్ లో విశేష ప్రయోగాలు చేసిన మంగళాభట్ అకాల మరణం తీరనిలోటని నివాళులు అర్పించారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు డా.అలేఖ్య పుంజాల మాట్లాడుతూ. . మంగళాభట్ సున్నిత మనస్కురాలు అని, నాట్యమే శ్వాసగా చివరి వరకు జీవించారని, ఒక మంచి స్నేహితురాలిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళాభట్ భర్త రాఘవరాజ్ భట్ మాట్లాడుతూ.. నృత్యం నేర్చుకోవడం నుంచి మొదలై మూడున్నర దశాబ్దాల పాటు ఇద్దరం ఒకే మాట గా ఒకే బాటగా జీవించామని, ఇరువురం కలిసే దేశ విదేశాల్లో వేలాది ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. ఇక నుంచి తనను మంగళారాఘవ రాజ్ భట్ గా పిలవాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.ఆనందా శంకర్, సంగీత నాటక అకాడమి పూర్వ అధ్యక్షురాలు దీపికారెడ్డి, కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీతలు డా.కళాకృష్ణ, డా.భాగవతుల సేతురామ్, డా.వనజ ఉదయ్, డా.యశోద ఠాకూర్, సీనియర్ జర్నలిస్ట్ డా.మహ్మద్ రఫీ, ప్రముఖ శిల్పి ఎం.వి.రమణారెడ్డి తదితరులు పాల్గొని మంగళాభట్ కు నివాళులు అర్పించారు.

# దూద్ బౌలి నుంచి బస్‌లను పునరుద్ధరించండి

### ఫలక్ నూమా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు పులిపాటి రాజేశ్ కుమార్ వినతి



చార్మినార్, మేజర్ న్యూస్: పాతబస్తీలోని దూద్ బౌలి నుంచి రద్దు చేసిన బస్సులను పునద్దరించాలని ఫలక్ నూమా ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ ను బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ మేరకు ఓ వినతి పత్రాన్ని డిపో మేనేజర్ రమేష్ కు అందజేశారు. దీనిపై డిపో మేనేజర్ రమేష్ స్పందిస్తూ ఈ విషయం తగిన చర్యలు తీసుకొంటామని, ఒకటి రెండు రోజుల్లో దూద్ బౌలి నుంచి బస్సు ట్రాయల్ రన్ నిర్వహించి ఆపై కచ్చితంగా సర్వీసులను పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారని పులిపాటి రాజేశ్ కుమార్ తెలిపారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన



హయత్ నగర్, మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల నియంత్రణపై హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీలో హయత్ నగర్ కు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసులు, కళాశాల సిబ్బంది, సిడిపిఓ బృందం విద్యార్థులకు యాంటీ డ్రగ్ పై అవేర్నెస్ కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## బోనాల మహోత్సవానికి మంత్రులను ఆహ్వానించిన నల్లపోచమ్మ దేవాలయ కమిటీ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నటరాజ్‌నగర్ సబ్జి మండి ఉమ్మిడి శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ మహంకాళి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న 103వ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శాసనమండలి సభ్యురాలు కాల్వ సుజాతలను మర్యాదపూర్వకంగా కలిసి బోనాల ఉత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రులు బోనాల ఉత్సవానికి తప్పకుండా హాజరవుతామని హామీ ఇచ్చారు. వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ పవిత్ర ఉత్సవంలో అమ్మవారికి అంబారి ఊరేగింపుతో ప్రత్యేక మహోత్సవాలు నిర్వహించనున్నట్టు కమిటీ తెలిపింది. దేవాలయ కమిటీ తరఫున అధ్యక్షుడు దోర్నల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్, కోశాధికారి దేశ బోయిన గోపాల్, సలహాదారులు శ్యామ్ సుందర్, నంద కిషోర్, ఉపాధ్యక్షులు నాస నర్సింహారావు, రమేష్, భాస్కర్, పాపయ్య, క్రాంతి, బిక్షపతి తదితరులు మంత్రులను కలిసారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ వినూత్న ఏర్పాట్లు చేపట్టాలని, ముఖ్యంగా పారిశుధ్యం, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి అవసరాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్టు కమిటీ తెలిపింది.



## తెలంగాణ పల్లె సినీమాలు అర్పణ వెడ్స్ అభిరామ్ షార్ట్ ఫిల్మ్‌లో విభిన్నమైన పాత్రను పోషించిన జన్న సరితకు ప్రత్యేక అవార్డు ప్రదానం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ పల్లె సినీమాలులో భాగంగా "అర్పణ వెడ్స్ అభిరామ్" షార్ట్ ఫిల్మ్‌లో వేశ్య పాత్రను కళ్ళకు కట్టినట్లు పోషించి, వేశ్య పాత్రకు ప్రాణం పోసినందుకుగాను, ప్రత్యేకంగా హన్మకొండ భద్రకాళి దేవాలయం ప్రాంతానికి చెందిన టైలర్ దాసారపు శేఖర్ కూతురు అయిన ఓరుగల్లు బిడ్డ,సీనియర్ సినీ ఆర్టిస్ట్ జన్న సరితను, తెలంగాణ యూ ట్యూబ్ ఛానల్ తరపున ఇటీవలే నిర్మల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఛానల్ నిర్వాహకులు రాం రమేష్ చేతుల మీదుగా ప్రత్యేకంగా జన్న సరితకు అవార్డుతోపాటు మెమోంటోను అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. అవార్డును అందుకున్న జన్న సరిత మాట్లాడుతూ తనకు పేదరికంలోనున్న కుటుంబాల ఆర్థిక స్థితిగతులు తనకు బాగా తెలుసని, తానుకసైతం పేదరికంనుంచే వచ్చానని ఆమె చెప్పారు. తాను షార్ట్ ఫిల్మ్‌లో పలు చిత్రాల్లో చిన్నపాటి పాత్రలు పోషించానని, ఆ పాత్రలకు పూర్తి న్యాయం చేయడంవల్లనే, తనకు ప్రత్యేకంగా యూ ట్యూబ్ ఛానల్ యాజమాన్యం ప్రత్యేకంగా అవార్డును అందజేసి సత్కరించినందుకు తాను ఆ ఛానల్



యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. తాను ఇంతకుముందుతాను "శ్రీవారు-మావారు", "ఆటో ప్రవంతి", "బుగ్గల జాకెట్", "రీల్స్ మొగుడు-ప్రతివత పెళ్ళాం", "లవ్"వంటి షార్ట్ ఫిల్మ్‌లో విభిన్నమైన పాత్రలు ధరించానని,తాను నటించిన షార్ట్ ఫిల్మ్‌లో ప్రత్యేకంగా "అర్పణ వెడ్స్ అభిరాం"షార్ట్ ఫిల్మ్‌లో తాను పోషించిన వేశ్య పాత్రలో తాను పోషించిన పాత్రను గుర్తించి యూ ట్యూబ్ ఛానల్‌వారు అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారని ఆమె చెప్పారు. వరంగల్ భాయ్ ఛానల్‌లోకూడ తాను పలు పాటలనుకూడ పాడినట్లు జన్న సరిత తెలిపారు.

# వయోజన టీకాలతో రోగనిరోధక వ్యవస్థ బలోపేతం

**- పిల్లలకు మాత్రమే కాదు పెద్దలకు కూడా టీకాలు ముఖ్యమే - ప్రతిమ గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. హారని రావు**

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : వయసు పెరిగే కొద్దీ రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుందని, వయోజన టీకాలు (వ్యాక్సిన్) తీసుకుంటే మన శరీరాలు ఇన్ఫెక్షన్లతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి సహాయపడతాయని ప్రతిమ గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. హారని రావు తెలిపారు. కాచిగూడ, ప్రతిమ ఆసుపత్రిలో గురువారం "పెద్దలకు టీకాల ప్రాముఖ్యత" అనే అంశంపై సదస్సు జరిగింది. డా. హారని రావు ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించగా, ప్రముఖ వైద్యులు, డయాబెటాలజిస్ట్, లిపిడాలజిస్ట్, ప్రతిమ ఆసుపత్రి డిపార్ట్మెంట్ అఫ్ అకాడెమిక్స్ మరియు మెడికల్ సర్వీసెస్ హెచ్‌ఓడి డా. జి. హరిచరణ్ వయోజన టీకాల ప్రాముఖ్యత పై ప్రత్యేక ఉపన్యాసం చేస్తూ బాల్య టీకాను మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నాము కానీ వయోజన రోగనిరోధకతపై దృష్టి పెట్టటడం లేదని, భారతదేశంలో వయోజన రోగనిరోధకత ఆరోగ్య సంరక్షణ సేవలలో అత్యంత నిర్లక్ష్యం చేయబడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. మలేరియా మరియు క్షయవ్యాధి వంటి వ్యాధులు తిరిగి రావడం వల్ల ప్రస్తుతం ఉన్న దుర్బలమైన ఆరోగ్య సంరక్షణ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని అలాగే వయోజన జనాభాలో అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. నివారించగల వ్యాధులను తగ్గించడానికి వయోజన టీకాలు అవసరం అని, పెద్దలకు టీకాలు మన శరీరాలు ఇన్ఫెక్షన్లతో మరింత



సమర్థవంతంగా పోరాడటానికి సహాయపడతాయని, టీకాలు వేయడం వల్ల ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియా, షింగిల్స్, హెపటైటిస్ మరియు టెటనస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలు సంక్రమించే ప్రమాదం తగ్గుతుందని అన్నారు. వయోజన టీకాలు రోగనిరోధకత అనారోగ్యాన్ని నివారించడమే కాకుండా అవుట్ పేషెంట్ సందర్శనలను, ఆసుపత్రిలో చేరడం తగించవచ్చునని అలాగే వైద్య ఖర్చులను ఆదా చేయవచ్చునని చెప్పారు. వయోజన రోగనిరోధకత సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని, ఇందుకు ప్రభుత్వాలతో పాటు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు వయోజన టీకాలపై ప్రజలకు అవగాహనా కల్పించాలని డా. జి. హరిచరణ్ కోరారు. ఈ సదస్సులో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్ లనుండి వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

# గోల్కొండ బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆషాఢ మాసం పురస్కరించుకొని గురువారం గోల్కొండ లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కలిసి పాల్గొన్నారు. అనంతరం జగదాంబిక అమ్మవారి ఆలయంలో బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆయొక్క అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సచిన్, ప్రసాద్, నాగరాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నాగోల్ డివిజన్ పరిధిలోని నర్సింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్- 1 అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ప్రస్తుతం కాలనీలో ఇళ్లు పెరిగి డ్రైన్స్, మంచినీటి సౌకర్యం, వోల్టేజ్ సమస్య కారణంగా నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి త్రీఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలని,నూతన రోడ్లు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, తన వద్దకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో నాగోల్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,కాలనీ గౌరవ అధ్యక్షులు అశోక్ రెడ్డి, అధ్యక్షుడు రామచంద్రమ్ యాదవ్,జనరల్ సెక్రటరీ అనిల్ రెడ్డి,కోశాధికారి మధుసూదన్ రెడ్డి, పాండురంగం,శివకుమార్ ,నరేందర్ ,వెంకట్ రావు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : కార్పొరేటర్ శ్రవణ్

**మహంకాళి అమ్మవారి దేవాలయంలో బోనాల పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓల్డ్ మల్కాజి గిరి మహంకాళి అమ్మవారి దేవాలయం వద్ద గురువారం కార్పొరేటర్ శ్రవణ్ అద్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖలతో బోనాల పండుగ సందర్బంగా సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్బంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..బోనాల ఉత్సవాలు ప్రతి సంవత్సరంలాగే, ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. పూర్తి స్థాయిలో శానిటైజేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా లైట్స్, బోనాల మార్గంలో చెట్ల కొమ్మల కత్తిరింపు, దోమల నివారణకు స్ప్రే చేయాలన్నారు. ముఖ్యంగా మోరి చెత్త (సీల్ట్) ఎత్తక పోవడం వల్ల ప్రజలు దాని మీదే నడవాల్సి వస్తోందని, చిన్న పాటి వర్షానికి మళ్ళీ అదే చెత్త మోరిలోకి పోతోం దని వాపోయారు. వెంటనే వాటర్ వర్క్స్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మల్కాజిగిరిలో పూర్తి స్థాయిలో గుంతలు పడిన రోడ్లు మరమ్మతు చేయాలని, నూతన రోడ్లు వెంటనే మొదలు పెట్టి, త్వరగా పూర్తి చేయాలని ఆయన ఇంజ నీరింగ్ డిపార్ట్ మెంట్ వారిని కోరారు. అలాగే అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు, సిఐ రవి, ఏఈ నవీన్, ఏఈ వెంకటేష్, ట్రాన్స్ కో ఏఈ గోపాల్, ఏఎం ఓహెచ్ మంజుల, వనజ, గిరి, నజీర్, టెంపుల్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వనస్థలి హిల్స్ కాలనీలో సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన



వనస్థలిపురం, మేజర్ న్యూస్: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలి హిల్స్ కాలనీలో 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సి.సి రోడ్లకు కార్పొరేటర్ రాగుల వెంకేశ్వర్ రెడ్డి తో కలిసి మాజీ ఎంపీ మధం యాష్కీ గౌడ్, రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌్డ్డి రాంరెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను వారి ద్రృష్టికి తీసుకువచ్చారు. అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్థామని మధు యాష్కీ గౌడ్, రాంరెడ్డి లం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలి హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్ రెడ్డి యాదిరెడ్డి , ప్రధాన కార్యదర్శి కంచి క్రిష్ణమోహన్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు నేలపాటి రామారావు, పాశం అశోక్ గౌడ్, సి.ఐ మహేష్, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్త సంబంధ వ్యాధులపై అవగాహన అత్యవసరం

**- 8-10 నుంచి 20%-%30% పిల్లల్లో థలసీమియా, సికిల్ సెల్ ఎనీమియా గుర్తింపు, త్వరిత నిర్ధారణ, చికిత్స అవసరం, హెమోగ్లోబినోపతీలపై కిమ్స్ ఆసుపత్రిలో సదస్సు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పిల్లల్లో కనిపించే జన్యుపరమైన రక్త సంబంధ వ్యాధులపై తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, వైద్యులు అంతా అవగాహన పెంచుకోవాలని నిపుణులు సూచించారు. హెమోగ్లోబినోపతీలపై కిమ్స్ ఆసుపత్రిలో జరిగిన ప్రత్యేక సదస్సులో వివిధ వైద్య కళాశాలల పీజీ విద్యార్థులు, బయోకెమిస్టులు, పాథాలజిస్టులు కలిపి 150 మందికి పైగా పాల్గొన్నారు. పాఠశాలల్లో మూడో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న పిల్లలకు పూర్తి రక్త పరీక్ష చేయడం వల్ల మొదటగా హెమోగ్లోబిన్ స్థాయి తెలుసుకోవచ్చు. హెమోగ్లోబిన్ తక్కువగా ఉన్నపుడు థలసీమియా లేదా సికిల్ సెల్ ఎనీమియా వంటి వ్యాధుల ఉండే అవకాశం ఉంటుందని గుర్తించవచ్చు. ఈ రకం ప్రాథమిక పరీక్షలతో కొన్ని ఉత్తర భారతదేశ ప్రాంతాల్లో 8%-%10% నుంచి 20%-%30% పిల్లల్లో ఈ వ్యాధులు గుర్తయ్యే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. అందువల్ల ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలన్నింటి లోనూ పిల్లల రక్తపరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి. వెంటనే ఈ వ్యాధులను గుర్తించి చికిత్స ప్రారంభించేందుకు ఇది సహాయపడుతుంది. కిమ్స్ ఆసుపత్రి హెమటో-ఆంకాలజీ విభాగాధిపతి మరియు బోన్ మారో మార్పిడి నిపుణుడు డాక్టర్ నరేంద్ర కుమార్ తోటా మాట్లాడుతూ, "ప్రాథమికంగా హీమోగ్లోబిన్ తక్కువగా ఉన్న పిల్లలను వేరు చేసి, వారికి మరింత నిర్ధారణ పరీక్షలు చేయాలి. సాధారణ రక్తహీనతేనా, లేదా థలసీమియా/సికిల్ సెల్ లాంటి జన్యుపరమైన వ్యాధులా అన్నది నిర్ధారించాలి. ఈ వ్యాధులు తల్లిదండ్రులలో ఒకరికి లేదా ఇద్దరికి మైనర్‌గా ఉండే అవకాశం ఉంది. అలాంటి వారిలో పిల్లలకు చిన్న వయసులోనే తగిన రక్తపరీక్షలు చేయించడం వల్ల, థలసీమియా మేజర్ ఉంటే ముందుగానే తెలిసిపోతుంది. దీనికి నిర్ధారణ పరీక్షలు ఉన్నాయి, వాటివల్ల స్పష్టత వస్తుంది" అని చెప్పారు. తదుపరి భాగంగా కిమ్స్ కడల్స్ ఆసుపత్రి పీడియాట్రిక్ హీమటో-ఆంకాలజీ విభాగం కన్సల్టెంట్ డాక్టర్ చందన మారెడ్డి, సీనియర్ జెనెటిక్ కౌన్సిలర్ డాక్టర్ పావనీ ఉపేంద్రం, నిమ్స్ ఆసుపత్రి బయోకెమిస్ట్రీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎం. నూర్జహాన్ తదితరులు కూడా మాట్లాడారు. ఈ సందర్భంలో హై పెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమటోగ్రఫీ (హెచ్ పి ఎల్ సి) అనే టెక్నాలజీ ద్వారా కూడా ఈ వ్యాధులను గుర్తించవచ్చని వివరించారు. పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాత వాటిని సరిగ్గా విశ్లేషించడం ద్వారా వ్యాధి ఏదో తెలుసుకోవచ్చు. ఇందుకు అవసరమైన నైపుణ్యం బయోకెమిస్టులు, పాథాలజిస్టులకు ఉండాలి. అలాగే మెడికల్ విద్యార్థులు కూడా ఈ విధానాలపై అవగాహన పెంచుకోవాలి. భవిష్యత్తు తరాలను ఈ ప్రాణాం తక వ్యాధుల నుండి కాపాడాలంటే ఇలా ప్రొఫెషనల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు అవసరం. కిమ్స్ ఆసుపత్రుల ల్యాబ్ విభాగాధిపతి డాక్టర్ రాధికా చౌదరి సదస్సుకు నేతృత్వం వహించగా, డాక్టర్ మహమ్మద్ మౌనుద్దీన్,డాక్టర్ ఎం.ఎ. ముకీత్ లు ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్‌లో బ్రైడల్ జ్యూయలరీ ఎగ్జిబిషన్ - ఈనెల 30వ తేదీ వరకు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వివాహం జీవితంలో ఒక మరపురాని ఘట్టం. ఈ శుభ ఘడియలను ఒక అపురూప జ్ఞాపకంగా మలుచుకునేందుకు ప్రయత్నం చేస్తూ ఉంటారు వధూవరులు. వధువు ధరించే ప్రతీ ఆభరణం ఆమె వ్యక్తిత్వానికి ప్రతిరూపం. ఈ ప్రత్యేకతను ప్రతిబింబించేందుకు 'శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ %డ% డైమండ్స్'లో బ్రైడల్ జ్యూయలరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 30వ తేదీ వరకు ఉంటుంది. ఈమధ్యనే శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ అతిపెద్ద షోరూంను జూబ్లీహిల్స్‌లోని రోడ్ నెంబర్ 45లో ప్రారంభించారు. ఈ షోరూంలోనే ఈ ఎగ్జిబిషన్ ఉంది. వధువు అయినా, సంప్రదాయ నగలపై ప్రేమ కలిగిన వారు అయినా 'శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ %డ% డైమండ్స్' పేరు వినే ఉంటారు. ఇప్పుడు ఈ ప్రఖ్యాత బ్రాండ్ ప్రత్యేక ఎగ్జిబిషన్ తో మీ ముందుకు వచ్చింది. శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ కలెక్షన్లు అన్ని బీఐఎస్ హాల్‌మార్క్ బంగారం, డబుల్ సర్టిఫైడ్ నేచురల్ డైమండ్స్‌తో అందుబాటులో ఉంటాయి. అందువల్ల ప్రతి నగ కూడా ఒక కళతో పాటు ఒక దీర్ఘకాలిక పెట్టుబడి అవుతుంది. జ్యూయలర్స్ స్టైలిస్టు బృందం మీకు నచ్చే నగలను మాత్రమే కాదు, మీ భవిష్యత్తులో విలువ పెరిగే నగల ఎంపికలోనూ సహాయం చేస్తుంది. అయితే, అందరి దృష్టి జూన్ 26 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ ప్రత్యేక ప్రదర్శన పైనే. ఈ వేడుకను ఎవరూ మిస్ కావద్దు. మీ కలల నగలకు ఇది ప్రారంభ అడుగు కావాలి. ఇది కేవలం వధువుల కోసమే కాదని ఒక జ్యూయలరీ స్టైలిస్ట్ చెప్తున్నారు. ఏ సందర్భానికి అయినా తమకు నచ్చిన నగలను ఎంపిక చేసుకోవచ్చున్నారు. టెంపుల్ జ్యూయలరీలో ఓ గాఢమైన అనుభూతి ఉంటుంది. అది మనస్సును, మన అసలైన రూపాన్ని మళ్లీ గుర్తుకు తెస్తుంది. ఇన్‌ఫ్లుయెన్సర్లను కలుసు కోండి- ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ప్రపంచానికి చెందిన హసిని ఎల్లారెడ్డి, త్రిశాలా కామత్, శౌక్యా రెడ్డి తదితర ప్రముఖ ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ ప్రదర్శనకు విచ్చేస్తున్నారు. వారు తమకు నచ్చిన వధూ బృందాల నగలను ట్రై చేస్తూ.. షాపర్లను కలుసుకుంటూ షోరూంలో నేరుగా జ్యూయలరీ స్టైలింగ్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత వధువు నగల స్టైలింగ్ కన్సల్టేషన్లు, సెల్ఫీకి సిద్ధంగా మ్యాజికల్ మూమెంట్లు, కొత్తగా లాంచ్ చేసిన ఎక్స్‌క్లూజివ్ పీస్‌లపై ప్రత్యేక ప్రీవ్యూ కలవు.



## గానకోకిల 'బెల్లి లలిత యాదవ్ విగ్రహం ఏర్పాటు చేయాలి : పూలపల్లి సుందర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై తెలంగాణ గాన కోకిల, యాదవుల ముద్దుబిడ్డ, బెల్లి లలిత యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నేరేడ్ మెట్ యాదవ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు పూలపల్లి సుందర్ యాదవ్ ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ యాదవ సంఘం నాయకులుగురువారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యంలో సూపరింటెండెంట్ నరసింహారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంత రం పూలపల్లి సుందర్ యాదవ్ మాట్లాడు తూ... తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన ప్రాణాన్ని తృణప్రాయంగా భావించి పోరాడిన యోధురాలు బెల్లి లలిత అని కొనియాడారు. అనేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్న బెల్లి లలిత యాదవ్ ను అగ్రకుల దురంహకారులు భువనగిరి గడ్డమీద 17 ముక్కలుగా నరికి చంపారని తెలిపారు. ఆమె పోరాట చరిత్రను భవిష్యత్ యాదవ జాతి బిడ్డలకు తెలిసే విధంగా సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై ఆమె విగ్రహం ఏర్పా టు చేయాలని సుందర్ యాదవ్ కోరారు. మినీ ట్యాంక్ బండ్ పై బెల్లి లలిత యాదవ్ విగ్రహా ఏర్పాటుకు ఎవరైనా అడ్డుపడితే నేరేడ్ మెట్ యాదవ సంఘం అఖిల భారత యాదవ మహాసభ ఊరుకోబోదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కసర బోయిన సతీష్ యాదవ్, పొన్నగంటి హరికృష్ణ యాదవ్, గజ్జి ప్రవీణ్ యాదవ్, పంజా శ్రీకాంత్ యాదవ్, గుండె బోయిన ఉపేందర్ యాదవ్, పర్ష శ్రీని వాస్ యాదవ్, మార బోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్‌సేన మహాసభ,ర్యాలీ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సేవాలాల్‌సేన ఆధ్వ ర్యంలో లంబాడీ ఆత్మగౌరవ మహాసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సేవాలాల్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యాసంజీవ్ నాయక్ సేవాలాల్ సేన వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది. సేవాలాల్ తెలంగాణరాష్ట్రం ఈ సభను నిర్వహించింది. వీఎస్‌టీ నుండి ఎస్వీకే దాకా లంబాడీ సేన మహార్యాలీగా కదిలి వచ్చారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ జన్మదిన వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ బాలాజీనగర్‌లోగల రాష్ట్ర కార్యాలయంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా రెడ్‌క్రాస్ సోసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి,సోసైటీ యూత్ కన్వీనర్ మణిదీప్,రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు యు. రాములు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రమేష్ కోడిచెర్ల,సంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ,కమిటీ సభ్యులు,,మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు,హైదరాబాద్ జిల్లా సెక్రెటరి జి.వి. శ్రీనివాస్ నాయీ తదితరులు విచ్చేసి,ప్రత్యేకంగా పాల్వాయి శ్రీనివాస్ నాయీకి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాకప్పి కేక్ తినిపించి,జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

## మరోసారి తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా ఎల్లూరి శివారెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మరోసారి ఎన్నికయ్యారు. పరిషత్తు సర్వసభ్యమండలి ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పరిషత్తు నియమావళిని అనుసరించి అధ్యక్షులు గురువారం విలేకరుల సమావేశంలో కార్యవర్గాన్ని ప్రకటించారు. పాతవారి స్థానంలో కొందరు సాహితీ ప్రముఖులకు కార్యవర్గంలో ఈసారి స్థానం కల్పించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి ఉపాధ్యక్షులుగా, డాక్టర్ జుర్రు చెన్నయ్య ప్రధాన కార్యదర్శిగా,మంత్రి రామారావు కోశాధికారిగా కొనసాగుతారని తెలిపారు. డాక్టర్ మసన చెన్నప్ప,డాక్టర్ సి. వసుంధర, ఆచార్య ఎస్.వి.రామారావు, ఆచార్య ఎన్. ఆర్. వెంకటేశం, మోతుకూరి నరహరి, డాక్టర్ డి చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ సురవరం కృష్ణవర్ధన్ రెడ్డి, రింగు రామ్మూర్తి, డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, గిరిజా మనోహర్ బాబు, డాక్టర్ టి. గౌరీ శంకర్,డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్, డాక్టర్ ఏ సిల్మా నాయక్ లను కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు ఎల్లూరి శివారెడ్డి ప్రకటించారు. డాక్టర్ ఏ.సిల్మా నాయక్ ను గౌరవ పరీక్షా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు కూడా తెలియజేశారు. ఈ కార్యవర్గం 2030 వరకు కొనసాగుతుందని తెలిపారు.

## ఏసీఎంఈ సోలార్‌కు ఎన్‌హెచ్‌పి బిడ్‌లో విజయం

**- ఏపీలో మొదటి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఏసీఎంఈ సోలార్ హోల్డింగ్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాజెక్టుల కోసం ఎన్ హెచ్ పీ సీ నిర్వహించిన స్వతంత్ర బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) టెండర్‌ను గెలుచుకుంది. దీని మొత్తం సామర్థ్యం 275 మెగావాట్లు/550 మెగావాట్ల గంటలు (ఎండబ్ల్యుహెచ్). ఈ ప్రాజెక్టులు కుప్పం, ఘనిలో వస్తున్నాయి. కుప్పం ప్రాజెక్ట్ కోసం కంపెనీ విజయం సాధించిన బిడ్ సామర్థ్యం 50 మెగావాట్లు /100 మెగావాట్ల గంటలు, టారిఫ్ ప్రతి మెగావాట్కు నెలకు రూ.2,10,000, ఘని ప్రాజెక్ట్ కోసం విజయం సాధించిన బిడ్ సామర్థ్యం 225 మెగావాట్లు / 450 మెగావాట్ల గంటలు, టారిఫ్ ప్రతి మెగావాట్కు నెలకు రూ.2,22,000. ప్రతి రోజూ రెండు గంటల చొప్పున రెండు పూర్తి ఆపరేషనల్ అమలు చేయగల సామర్థ్యాన్ని ఈ ప్రాజెక్ట్ కలిగి ఉంది. ఈ ప్రాజెక్టుకు ఏసీఎంఈ సోలార్‌కు ప్రభుత్వం నుంచి ప్రాజెక్ట్ మొత్త ఖర్చు 30 శాతం లేదా ప్రతి మెగావాట్ల గంటకు రూ.27 లక్షల ప్రాతిపదికన వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వైజీఎఫ్) అందనుంది. ఇందులో ఏది తక్కువవో అది వర్తిస్తుంది. ఈ మైలురాయి ద్వారా, ఏసీఎంఈ సోలార్ తన ప్రస్తుత సౌర, గాలి, ఎఫ్ డీ ఆర్ ఈ, హైబ్రిడ్ పునర్వినియోగ శక్తి ప్రాజెక్టులకు తోడు మొదటిసారి స్వతంత్ర బీఈఎస్ఎస్ (బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్) ప్రాజెక్టులను తన పోర్ట్‌ఫోలియోలోకి చేర్చుకుంది. ఈ వేలం ఫిబ్రవరి 2025లో జరిగింది. ఈ సందర్భంగా ఏసీఎంఈ సోలార్ హోల్డింగ్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కశ్యప్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ హెచ్ పీ సీ స్వతంత్ర బీఈఎస్ఎస్ ప్రాజెక్టును అభివృద్ధి చేసే అవకాశం రావడం గర్వంగా ఉందన్నారు. దీని ద్వారా భారతీయ విద్యుత్ వ్యవస్థ విశ్వసనీయతను బలోపేతం చేయడం, పునర్వినియోగ శక్తిలో మార్పును వేగవంతం చేయడం లక్ష్యమన్నారు. ఆధునిక నిల్వ సాంకేతికతను విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు. సమాజం మీద సానుకూల ప్రభావం చూపే ప్రాజెక్టుగా మారుతుందన్నారు.

# నర్సుల తొలగింపు దుర్మార్గం ..

▶▶ క్లిష్ట సమయంలో సేవలందించిన నర్సుల పట్ల నిర్లక్ష్యం తగదు ▶▶ వెంటనే వారిని విధుల్లోకి తీసుకొని, క్రమబద్ధీకరించాలి

▶▶ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ వైద్యశాఖలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ ల తొలగింపు దుర్మార్గం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. శాశ్వత ప్రాతిపదికన నర్సులను నియమించుకున్నామని, గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను అన్యాయంగా తొలగించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వారందరు రోడ్డున పడ్డారని, కుటుంబ పోషణ భారమై దుర్భరమైన జీవితాలు వెళ్లదీస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. హైదరాబాద్, కోఠి, డిహెచ్ఎంఎస్ కార్యాలయంవద్ద గురువారం తొలగించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఆప్ తెలంగాణ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్ నేతృత్వం వహించగా డాక్టర్ దిడ్డి సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జండాలు, ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ డిహెచ్ఎంఎస్ కార్యాలయం వైపు దూసుకెళ్ళగా, పోలీసులు అడ్డుకోగా, ఆప్ శ్రేణులు పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు ఆప్ కార్యకర్తలను, నర్సులను బలవంతంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. తొలుత డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకొని రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వందలాదిమంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లుగా చాల సంవత్సరాలుగా పని చేస్తున్నారని అన్నారు. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగి సంరక్షణలో ముందు వరుసలో ఉంటూ తగిన సేవలతో మహమ్మారిని ఆపడంలో వారు కీలక పాత్ర పోషించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను విదుల్లోనుండి తొలగించి వారి పొట్టకొట్టడం అన్యాయం అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లు విధుల్లోకి తీసుకోవాలని లేదా ఎన్.హెచ్.ఎం నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వీరందరికి మళ్ళీ ఉద్యోగావకాశాలు కల్పించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ కరోనా సమయంలో సేవలందించిన కాంట్రాక్టు నర్సులు శిక్షణ పొంది, నైపుణ్యామా గలవారిని, వారిని ప్రభుత్వం అక్రమంగా తొలగించడం సిగ్గుచేటన్నారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోని 30 మందిపైగా నర్సులను తొలగించడంతో వారి బ్రతుకులు రోడ్డుపాలైయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు. తొలగించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నర్స్ లను వెంటనే విధుల్లోకి తీసుకోకుంటే వారి తరపున పోరాటాలను తీవ్రతరం చేస్తామని బుర్ర రాము గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఆప్ నేతలు మొహమ్మద్ మాజీద్, జావీద్ షరీఫ్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు, సుధారాణి, రమ్య గౌడ్, దర్శనం రమేష్, సలా ఉద్దీన్, సమీర్, రాకేష్ రెడ్డి, ఇస్మాయిల్, అజీమ్ బైగ్, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో డాక్టర్ రామాంజనకు పిహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని రామాంజన కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. సాగే ఉపరితలాలపై పోరస్ మాధ్యమం ద్వారా కాసన్ ద్రవ ప్రవాహాలపై అయస్కాంత క్షేత్ర ప్రభావాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.అరుణ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రామాంజన పరిశోధన సజాతీయ పోరస్ మీడియాలో పొందుపరిచిన స్ట్రెచింగ్ షీట్లపై కాసన్ ఫ్లూయిడ్ ప్రవాహ ప్రవర్తనపై దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ అధ్యయనం సోరెట్, డుఫోర్ ప్రభావాలు, ఉష్ణ వికిరణం, ఉష్ణ వనరులు, సింకులు, రసాయన ప్రతిచర్యలతో సహ వివిధ డైమెన్షన్ లెస్ పారామితులను నిశితంగా విశ్లేషించిందన్నారు. షూటింగ్ టెక్నిక్ తో కలిపి సారూప్య పరివర్తనలు, రంజ్-కుట్టా నాల్గవ-ఆర్డర్ పద్ధతిని ఉపయోగించి, ఆమె పని వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్లపై భౌతిక పారామితుల ప్రభావంపై విలువైన ఫలితాలను అందించినట్లు వివరించారు.

డాక్టర్ రామాంజన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ రామాంజన సాధించిన విజయం ఎంతో గర్వంగా ఉందని, విద్యా, పరిశోధన ప్రయత్నాల లో ఆమె నిరంతర విజయం సాధించాలని వారు అభిలషించినట్లు తెలిపారు.

## వ్యసనాలకు వ్యతిరేకంగా 'సైలెంట్ నో మోర్' ప్రచారం

టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేఖ ఒస్వాల్




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 'సైలెంట్ నో మోర్' అనే అవగాహన ప్రచారాన్ని నగరంలో జన సంచారం ఎక్కువగా ఉండే పలు ప్రాంతాల్లో నిర్వహించినట్లు టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేఖ ఒస్వాల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడినవారు తమ సమస్యలను బయటపెట్టి, సహాయం కోరి, కోలుకునే దిశగా మొదటి అడుగు వేయాలని ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుందని తెలిపారు. 'మంచి కోసం పిచ్చిగా పని చేయండి' అనే తమ కంపెనీ నినాదానికి కట్టుబడి, టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఉద్యోగులు హైదరాబాద్ తో పాటు పుణె, బెంగళూరు, ముంబై నగరాల వీధుల్లో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని ప్రచారం చేశారు. డ్రగ్స్ సమస్యను గుర్తించి, దాని గురించి మాట్లాడి, మెరుగైన జీవితాన్ని ఎంచుకోవాలని ప్రజలను కోరారు. మనం మౌనం వీడినప్పుడే నిజమైన మార్పు ప్రారంభం అవుతుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. మాదకద్రవ్య వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు.

## గోల్కొండ కోటలో జరిగే బోనాల ఉత్సవంలో విద్యుత్ ఏర్పాట్లను పర్యవేక్షించిన డైరెక్టర్ (కమర్షియల్) చిలకమారి చక్రపాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-మహంకాళి అమ్మవారి నెల రోజులపాటు కొనసాగే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి గోల్కొండ కోటలో ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం విద్యుత్ శాఖ డైరెక్టర్ చిలకమారి చక్రపాణి ప్రత్యేకంగా గోల్కొండ కోటను సందర్శించి, అక్కడ తమ కిందిస్థాయి అధికార,సిబ్బంది చేపడుతున్న విద్యుత్ ఏర్పాట్లను పూర్తిగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టిజిఎస్‌పిడిసిఎల్ సెంట్రల్ సర్కిల్ ఎస్.ఈ. వెంకన్న ప్రత్యేకంగా గోల్కొండ కోటలో బోనాల జాతర ఉత్సవంలో విద్యుత్ సరఫరాకు ఏమాత్రం అంతరాయం కలుగకుండా చేపడుతున్న ఏర్పాట్ల గురించి డైరెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో రేతిబౌలి డివిజనల్ ఇంజనీర్ టి. సుధీర్, గోల్కొండ డివిజన్ ఏ.డి.ఈ. మాధవ్‌రావు,గోల్కొండ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్,లంగర్‌హౌజ్ సెక్షన్ ఏ.ఈ. సాంబశివరావు,సి.బి.డి. అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు, ప్రయాణీకుల సౌకర్యార్థం

17 హెచ్ ఆర్టీసీ బస్‌ను అంతర్గత కాలనీలలో నడపాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి, మౌలాలి ప్రాంత ప్రజలకు,వివిధ పాఠశాలల విద్యార్థులకు అనువుగా ఉండే లా ప్రశాంత్ నగర్, ఉప్పరిగూడ, ఆర్టీసీ కాలనీల మీదుగా ఇసిఐఎల్ వరకూ ఆర్టీసీ బస్సులను నడ పాలని మల్కాజిగిరి మండల విద్యాశాఖ అధికారి సురేష్ కోరారు. గురువారం ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఈ సమస్యను ఆయన దృష్టికి తీసు కుని వెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, కుషాయిగూడ బస్ డిపో మేనేజర్ మహేశ్ కుమార్ కి రాసిన లేఖను మండల విద్యాశాఖ అధికారి సురేష్, మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆర్టీసీ డిపో మేనేజర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మౌలాలి రైల్వే క్వార్టర్స్, ఉప్పరిగూడ, ఆర్టీసీ కాలనీ, షఫీనగర్ లలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లు అధికంగా ఉన్నాయని, ఆయా పాఠశాల ల విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం 17 హెచ్ ఆర్టీసీ బస్ ను ఈ కాలనీల గుండా నడపాలని కోరారు. వినతిపత్రం సమర్పించి న వారిలో బిఆర్ఎస్ నాయకులు భాగ్యనంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, బుద్ది నర్సింగ్ రావు, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మహీంద్రా విశ్వవిద్యాలయం, ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీ భాగస్వామ్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఇటలీలోని ప్రముఖ ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీకి చెందిన సీపీఎస్టీ అలిమెంటితో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ భాగస్వామ్యంపై మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి, సీపీఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, సీపీఎస్టీ సంయుక్తంగా ఇటాలియన్ గాస్ట్రోనమీ, ఇటాలియన్ పేస్ట్రీ ఆర్ట్స్ పై ప్రత్యేక మూడు నెలల షార్ట్ టర్మ్ కోర్సును అందించనున్నాయి. పాకశాస్త్రంపై ఆసక్తి, ప్రొఫెషనల్ గా ఎదగాలనుకునే వారికి ఈ కోర్సు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు అనుభవపూరిత అభ్యాసం, అంతర్జాతీయ పరిచయం, సాంస్కృతిక మార్పిడులతో కూడిన ఓ విశిష్టమైన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. ఆతిథ్య రంగంలో యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందన్నారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ డీన్ షెఫ్ కే తిరుజ్ఞాన సంబంధం మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ప్రామాణిక పాకశాస్త్ర విద్యను అందించాలన్న మా నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనమన్నారు. పాకశాస్త్ర శిక్షణలో సీపీఎస్టీ ప్రమాణాలు, ఆతిథ్య రంగంలో తదుపరి తరం నిపుణులను తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి మాట్లాడుతూ ఇటాలియన్ పాకశాస్త్ర నైపుణ్యాన్ని భారతీయులకు చేరవేయడానికి మహీంద్రా యూనివర్సిటీతో చేతులు కలపడం ఆనందంగా ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ సాంస్కృతిక దృష్టితో నూతన తరం పాకశాస్త్ర నిపుణులను తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యమన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం విద్యా సంస్థల మధ్య ఒప్పందం కాదన్నారు. అది పాకశాస్త్ర విద్యలో ఆవిష్కరణ, ఉత్సాహం, శ్రేష్ఠత కోసం ఒక నిబద్ధత అన్నారు. ఈ ఒప్పందం ద్వారా స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇటలీలోని సీపీఎస్టీ క్యాంపస్‌లో విద్యను అభ్యసించే అవకాశం పొందుతారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్టీ అలిమెంటి అకడమిక్ మేనేజర్ అన్నా మారియా స్పాటెనా, అకడమిక్ బిజినెస్ గ్రోత్ కన్సల్టెంట్ సన్నీ మెనన్ పాల్గొన్నారు.

# యాచక రహిత నగరానికి జీహెచ్ఎంసీ స్పెషల్ డ్రైవ్

- బషీర్ బాగ్, సెక్రెటరియేట్, నాంపల్లి, బేగంబజార్ ప్రాంతాల్లో జంక్షన్ల స్పెషల్ డ్రైవ్
- 221 మంది యాచకులకు గుర్తింపు
- ఫుట్ పాతులపై ఉండేవారిని జిహెచ్ఎంసి షెల్టర్ హెూమ్లకు తరలింపు
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకే అన్ని సర్కిలలో డ్రైవ్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ లో పలు ప్రధాన కూడళ్ళలో ఇబ్బందులు కలిగిస్తున్న యాచకులను గుర్తించి షెల్టర్ హెూమ్ లకు లేదా సంబంధిత కుటుంబ సభ్యులకు అప్పగించే కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ చేపట్టింది. జీహెచ్ఎంసీ కమీషనర్ ఆదేశాలమేరకు ఇప్పటికే, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ప్రధానంగా, బషీర్ బాగ్, సెక్రెటరియేట్, నాంపల్లి, బేగంబజార్ తదితర ప్రాంతాల్లో జంక్షన్ల వద్ద ఉండే యాచకులు, ఫుట్ పాత్ లపై ఉండే వారిని గుర్తించి జీహెచ్ఎంసీ నిర్వహించే షెల్టర్ హెూమ్ లకు తరలిస్తున్నారు. మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని తమ స్వంత ఊర్లకు, నివాసాలకు పంపిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని, జీహెచ్ఎంసీ అర్బన్ కమ్యూనిటీ విభాగం ఆధ్వర్యంలో గత రెండు, మూడు రోజులుగా ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడళ్లు, మతపరమైన ప్రదేశాలలో భిక్షాటన చేసే వారి గురించి సమాచారం అందుకొని, వారిని, వైద్య పరీక్షల తర్వాత పోలీసుల సహకారంతో జీహెచ్ఎంసీ షెల్టర్ హెూమ్స్కు తరలించే ఏర్పాటు చేస్తున్నారు.

ఈ కొద్దీ రోజులుగా యు.సి.డీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ యాచకుల తరలింపులో 221 మందిని గుర్తించారు. వీరిలో 173 మంది పురుషులు, 37 మంది స్త్రీలు, 11 పిల్లలున్నారని గుర్తించారు. వీరిలో 19 మందిని జీహెచ్ఎంసీ నిర్వహిస్తున్న షెల్టర్ హెూమ్ కు తరలించగా, మిగిలిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపించారు. యాచకులు, ఫుట్ పాత్ లపై ఉండేవారిని షెల్టర్ హెూమ్ లకు లేదా వారి కుటుంబ సభ్యుల వద్దకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇందుకై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని జీహెచ్ఎంసీ యు.సి.డీ అధికారులు తెలిపారు.

# బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
- బోనాల జాతరకు 20 కోట్ల నిధులు విడుదల
- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ శాంతులతో, ఆయురోగ్యాలతో ఉండాలి
- రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా తల్లి దీవెనలు ఉండాలి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : బోనాల ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడ మాసం బోనాల ఉత్సవాలతో రాష్ట్రంలో పండుగ వాతావరణం మొదలవుతుందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో బోనాల సందడి నెలకొంటుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ శాంతులతో, ఆయురోగ్యాలతో జీవించాలని రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా తల్లి దీవెనలు ఉండాలని సిఎం ఆకాంక్షించారు. జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు బోనాల ఉత్సవాల ఏర్పాట్లు, భక్తుల సదుపాయాల కోసం 20 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# రంజింపజేసిన సిరికాకోలనుచిన్నది - నృత్య రూపక ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళం ఆంధ్ర శ్రీమహా విష్ణువు దేవాలయం కొలువైన గ్రామం ఆ దేవాలయాన్ని శ్రీ కృష్ణ దేవరాయలు దర్శించి తరువాతనే ఆయన ఆముక్త మాల్యద కావ్య రచన ఆరంభించారని ప్రతీతి కాగా అదే కాలంలో అలువేణి అనే దేవదాసి చుట్టూ అల్లుకున్న కథ సిరికాకోలను చిన్నది. దేవదాసీ వ్యవస్థలో పుట్టిన అలువేణి తల్లి అభీష్టానికి వ్యతిరేకంగా శ్రీకాకులాంధ్ర మహా విష్ణువునే భర్తగా భావించి

ఆ దేవాలయంలో సేవలు చేస్తూ ఉంటుంది . కృష్ణ దేవరాయలు ఆ ప్రాంతానికి మార్తాండ శర్మను మండలదీశుడుగా నియమిస్తారు. అలువేణి పై శర్మ వ్యామోహం పెంచుకుని మహావిష్ణుగా ఆభరణాలు ధరించి ఆమెను నమ్మించి జీవనం సాగిస్తాడు. చివరకు కృష్ణ దేవరాయలు సభలో అలువేణి గర్భవతిగా బయట పడడంతో ఇందుకు కారణమైన శర్మను అలువేణి తల్లి ఆమె మిత్రులను శిక్షించడంతో కథ ముగుస్తుంది. జానపదం పౌరాణికం చరిత్ర మిళితమైన సిరికాకోలను చిన్నది విఖ్యాత గీత రచయిత వేటూరు సుందర రామ మూర్తి రాయగా భార్గవి పరమేశ్వరన్ సహకారంతో ప్రముఖ నాట్య గురువు స్మిత మాధవ్ నృత్య దర్శకత్వం చేయగా రవీంద్రభారతి ప్రధాన వేదిక పై రాగ సప్త స్వరం, పర్ణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రదర్శించారు. 18 దృశ్యాలుగా సుదీర్ఘంగా సాగిన నృత్య రూపకం మహా మహులైన సంగీత రూపకల్పన చేయడం వేటూరి సాహిత్యం ఆసాంతం ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేశాయి. స్మిత మాధవ్ ప్రధాన పాత్రలో రాణించగా నలబై మంది కళా కారులు రూపకం రక్తి కట్టించారు అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో మా లక్ష్మి గ్రూపు హరీష్ యార్లగడ్డ విద్యా వేత్త ప్రీతి రెడ్డి, సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, సినీ రచయిత భారవి, డాక్టర్ సతీష్ రెడ్డి, వేటూరి సతీమణి రాజ్యలక్ష్మి తమ అభినందన తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దృశ్య కావ్యంగా ప్రదర్శన ఉందన్నారు. రాగ సప్త స్వరం రాజ్య లక్ష్మి స్వాగతం పలుకుతూ.. వేటూరి రచనను తమ సంస్థ నిర్వహణలో ప్రదర్శించడం ఆనందంగా ఉందన్నారు.

## హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి 5 కోట్ల 57 లక్షల నిధులు మంజూరు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో హస్తినాపురం డివిజన్ కు సంబంధించి 5 కోట్ల 57 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా హస్తినాపురం కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. టీకేఆర్ రోడ్ నుండి వయా గ్రీన్ ల్యాండ్స్ కాలనీ వందన పూరి సాగర్ ఎంక్లేవ్ నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు( అలేఖ్య టవర్స్ ముందు వరకు ) వరకు రోడ్డు నిర్మాణానికి హస్తినాపురం సౌత్ కాలనీలో ఫుట్ పాత్ నిర్మాణానికి షిరిడి సాయి నగర్ జెడ్పి రోడ్ నుండి హస్తినాపురం సెంట్రల్ సిగ్నల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి స్టాండింగ్ కమిటీ ఆమోదముద్ర వేసిందని ఆమె తెలిపారు. ప్రతి కాలనీ అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాబోయే ఆరు మాసాలలో డివిజన్ పూర్తిస్థాయి అభివృద్ధి జరిగే విధంగా టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఆశీస్సులతో ప్రతి పనికి నిధులు మంజూరయ్యేలా చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ పేర్కొన్నారు.

# నేడు సికింద్రాబాద్ జగన్నాథ రథయాత్ర -శ్రీ జగన్నాథ స్వామి ట్రస్ట్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఒడిస్సాలోని పూరిలో జరిగే జగన్నాథ రథయాత్రను పురస్కరించుకొని నగరంలో కూడా రథయాత్రను నిర్వహించనున్నట్లు శ్రీ జగన్నాథ స్వామి ట్రస్ట్ ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ గత 130 సంవత్సరాల నుంచి జనరల్ బజార్ లోని జగన్నాథ ఆలయం నుంచి రథయాత్ర క్రమం తప్పకుండా జరుగుతోందన్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం దర్శనం కోసం ఆలయ ద్వారాలు ఉదయం 6:15 గంటలకు తెరిచి మధ్యాహ్నం 1 గంటలకు మూసివేస్తామన్నారు.ఆ తర్వాత రథయాత్ర ఊరేగింపు సాయంత్రం 4 గంటలకు ఆలయం నుంచి ప్రారంభమై జనరల్ బజార్ నుండి కొనసాగి సాయంత్రం 6:30 నుంచి రాత్రి 11:00 వరకు ఎంజి రోడ్డుకు చేరుకుంటుందని వెల్లడించారు.ఆ తర్వాత రాణిగంజ్లోని హిల్ స్ట్రీట్ నుంచి వెళ్లి మరుసటి రోజు ఉదయం 4:00 గంటలకు ఆలయానికి తిరిగి చేరుకుంటుందని ప్రకటించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## గోల్కొండ కోటలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గొల్కొండ కోటలోగల చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక–శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ గోల్కొండ కోటలోగల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన గోల్కొండ కోట పరిసరాల్లో చేపట్టిన పోలీసు బందోబస్తును స్వయంగా కిందిస్థాయి అధికారులతోకల్సి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్,ట్రాఫిక్ జాయింట్ సి.పి.డి. జోయల్ డేవిస్,ఎస్.బి. డి.సి.పి. కె. ఆపూర్వరావు, సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,టాస్క్‌ఫోర్స్ అదనపుడి.సి.పి. అందె శ్రీనివాసరావు,గోల్కొండ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్‌తోపాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,అదనపు పోలీసు బలగాలు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్,షీ టీమ్, టాస్క్‌ఫోర్స్,ఎస్.బి.,ఇంటెలిజెన్స్,మహిళా పోలీసులు,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టి.బి. వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి : కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జిల్లాలో టి.బి. వ్యాధి నివారణకు పకడ్బందిగా తగిన చర్యలు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టి.బి.వ్యాధి నిర్మూలన తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, జిల్లా క్షయ నివారణ అధికారి డా. చర్లదేవి, డి.సి.హెచ్.ఎస్. సూర్య సాయి, వివిధ వైద్యశాలల వైద్యాధికారులు,వైద్య విధాన పరిషత్,సూపరింటెండెంట్లు, ఆరోగ్యశ్రీ కో–ఆర్డినేటర్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

–రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః డ్రగ్స్ రహిత తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని,అందుకు ప్రతి ఒక్కరు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పాటుపడాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం నెక్లెస్ రోడ్డులోగల జల విహార్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ యాంటీ నార్కొటిక్ బ్యూరో హైదరాబాద్,దివ్యాంగులు,వయో వృద్ధులు,ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారిత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఏస్సీ,ఎస్టీ మైనార్టీస్,వికలాంగులు,వయోవృద్ధుల శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్‌కుమార్‌కూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఏమ్మెల్యే బీర్ల ఐలయ్య,మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రాంచంద్రన్, నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,వయో వృద్ధుల శాఖ సంచాలకులు శైలజా,ఎక్సైజ్ శాఖ కమీషనర్ హరి కిరణ్,అదనపు సి.పి. సుధీర్‌బాబు, ఏ.డి. రాజేందర్, సినీనటుడు నిఖిల్‌తోపాటు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బద్రుకా మేనేజ్‌మెంట్ స్కూల్‌కు కొత్త డీన్



కొండాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ మేజర్ న్యూస్ : బద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (బీఎస్ఎం) డీన్ పదవికి డాక్టర్ ఎస్. అరుణాచలానికి నియమిస్తూ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా పరిశోధించిన అనంతరం ఈ నియామకం జరిగింది.విద్యా రంగంలో దశాబ్దానికి పైగా అనుభవం కలిగిన డాక్టర్ అరుణాచలం, టెక్సాస్ టెక్ విశ్వవిద్యాలయంలో మార్కెటింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. అంతకుముందు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో అధ్యాపకుడిగా సేవలందించారు. ఈ వ్యవధిలో మూడు సార్లు "ఆఫ్ ది ఇయర్ ప్రొఫెసర్" అవార్డులు అందుకున్నారు. వ్యాపార ఉద్యమాల కేంద్రానికి అకడమిక్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు.గతంలో గోద్రెజ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి ప్రైవేటు సంస్థల్లో ఉన్నత పదవుల్లో పని చేశారు. మార్కెటింగ్ వ్యూహాలు, వినియోగదారుల పై అధ్యయనాలు అనేక పరిశోధనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల ఉన్న పత్రికల్లో వ్యాసాలు ప్రచురించారు.

భారతదేశంలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్‌లో విద్యనభ్యసించిన ఆయన, ఐయోవా స్టేట్ విశ్వవిద్యాలయం నుండి మార్కెటింగ్‌లో డాక్టరేట్, గణితశాస్త్రంలో మైనర్ డిగ్రీ, పరిమాణాత్మక మానసిక శాస్త్రంలో ప్రత్యేక సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ అరుణాచలం, "బద్రుకా విద్యాసంస్థ విశిష్టమైన పాత్ర పోషిస్తోంది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే కృషిలో భాగమవుతున్నందుకు గర్వంగా ఉంది. పరిశ్రమ, ప్రభుత్వ రంగాల అనుభవాన్ని తరగతి గదిలోకి తీసుకురావడమే నా లక్ష్యం. విద్యార్థులను సామాజికంగా బాధ్యతాయుతంగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తాను" అని తెలిపారు. బీఎస్ఎం పాలక మండలి అధ్యక్షుడు డాక్టర్ అశోక్ అగర్వాల్ మాట్లాడుతూ, "విద్యా వ్యూహాల రూపకల్పనలో అనుభవమున్న అరుణాచలం లాంటి నిపుణుడు సంస్థకు అవసరమయ్యాడు. ఐటీ, నూతన సాంకేతికత, బోధనలో అనుభవం ఉన్న అరుణాచలం నాయకత్వంలో విద్యా విధానం మరింత ముందుకు సాగుతుందనే ఆశ ఉంది" అన్నారు.

మాజీ డీన్ డాక్టర్ ప్రభు అగర్వాల్ మాట్లాడుతూ, "విద్యా రంగంలో బద్రుకా మరింత ముందుకు సాగాలన్న సంకల్పం ఈ మార్పులో ప్రతిబింబిస్తుంది. అరుణాచలానికి ఉన్న విశాల దృక్పథం, పరిశోధనా నైపుణ్యం సంస్థకు మంచి తోడ్పాటు అందిస్తాయి" అని అన్నారు.

## పల్స్ క్యాండీ విక్రయాల్లో సంచలనం 750 కోట్ల టర్నోవర్‌తో దేశంలో నంబర్ వన్



హైదరాబాద్ మెజర్ న్యూస్: దేశవ్యాప్తంగా పేరొందిన డిఎస్ గ్రూప్‌కు చెందిన పల్స్ క్యాండీ 750 కోట్ల వార్షిక అమ్మకాల మైలురాయిని అధిగమిస్తూ, భారతదేశపు నంబర్ వన్ హార్డ్ బాయిల్డ్ క్యాండీగా ఘనతను అందుకుంది. గత తొమ్మిది సంవత్సరాలుగా అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్న ఈ బ్రాండు 2024–25 ఆర్థిక సంవత్సరంలోనే 750 కోట్ల క్యాండీలను విక్రయించి సంచలనం సృష్టించింది. పల్స్ క్యాండీ పరిశ్రమ వృద్ధి రేటు 9 శాతాన్ని మించుతూ 15 శాతం వార్షిక వృద్ధిని సాధించడమే కాకుండా, మార్కెట్‌లో 19 శాతం వాటాతో నిలకడగా దూసుకుపోతున్నది. "పల్స్‌ను దేశీయ అభిరుచులకు అనుగుణంగా రూపొందించాం. మామిడి రుచిలోని కారత్వం, పళ్ళలాగా మధురత్వం కలయికగా వినూత్నంగా అందించామని", సంస్థ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు.పల్స్ ప్రయాణం 2015లో ప్రారంభమైంది. అప్పట్లో అధికంగా ప్రాచుర్యంలో ఉన్న పాశ్చాత్య క్యాండీలకు ప్రత్యామ్నాయంగా భారతీయ అభిరుచులకు దగ్గరగా ఉండే పచ్చి మామిడి రుచిని కేంద్రంగా ఉంచి రూపొందించిన ఈ ఉత్పత్తి, మొదటి నుంచే వినియోగదారులను ఆకట్టుకుంది. "ప్రాణం పోయినా పల్స్ మాత్రం పోదు" అనే నినాదంతో మార్కెట్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), అహ్మదాబాద్ తమ మార్కెటింగ్ శ్రేష్టతా కేస్ స్టడీగా పల్స్ క్యాండీ విజయాన్ని అధ్యయనం చేయడం గర్వకారణమని సంస్థ పేర్కొంది. 2023లో 1,150 గాలిపటాలతో నిర్వహించిన 'పల్స్ ఆఫ్ ది స్కై' కార్యక్రమం లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నది.పల్స్ బ్రాండ్‌కు సంబంధించి పైనాపిల్, ఆరెంజ్, లిచీ వంటి రుచులలో పలు కొత్త వేరియంట్లు లాంచ్ చేయడమే కాకుండా, 'షాట్స్' రూపంలో ఫార్మాట్ ఆవిష్కరణలు చేయడం ద్వారా సమకాలీన అవసరాలకు అనుగుణంగా బ్రాండును అప్‌డేట్ చేస్తూ వచ్చారు. దీన్ని తోడుగా దేశవ్యాప్తంగా 35 లక్షల ఔట్లెట్లలో అందుబాటులో ఉంచి, పంపిణీ వ్యవస్థను బలోపేతం చేశారు. పల్స్ విజయంతో స్ఫూర్తి పొందిన డిఎస్ గ్రూప్, పాస్‌పాస్, రజనీగంధ సిల్వర్ పెరల్స్, చింగిల్స్, లవ్ట్ వంటి ఇతర బ్రాండ్లను కూడా వినియోగదారులకు మరింత చేరువ చేస్తూ, నైతిక మిఠాయి విభాగంలో తనదైన ముద్ర వేసింది. మొత్తంగా తీసుకుంటే, పల్స్ క్యాండీ భారతీయ మిఠాయి మార్కెట్లో ఒక విప్లవాత్మక పరిణామంగా మారింది. దేశీయ రుచులపై అవగాహనతో, వినూత్నంగా ఆవిష్కరించిన బ్రాండింగ్‌తో ఈ విజయాన్ని సాధించిన డిఎస్ గ్రూప్ దేశీయ సంస్థలకు ఒక ఆదర్శంగా నిలిచింది.

## జంట నగరాల బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ.20కోట్ల నిధులు జారీ : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అత్యంత అంగరంగ వైభవంగా హైదరాబాద్ జిల్లా ,జి.హెచ్.ఎం.సి. పరిధి లోగల అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం ఈసారి రూ.20కోట్లను 2,783 దేవాల యాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణకోసం చెక్కుల రూపంలో నిధులను జారీ చేయడం జరిగిందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు అందించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. గఆషాడ మాసంలో ముందుగా గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక–మహంకాళి అమ్మవారి మొట్ట మొదటి బోనాలు జూన్,26వ తేదిన ప్రారంభం అయి,జూలై,24వ తేదివరకు ముగుస్తుందని ఆయన చెప్పారు. జూలై ఒకటి,రెండో తేదిల్లో బల్కంపేట ఏల్లమ్మ అమ్మవారికి బోనాలు, జూలై,13,14వ తేదిల్లో సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినిమహంకాళి దేవస్థానంలో,జూలై,20వ పాత బస్తీలోని లాల్ దర్వాజాలోగల శ్రీ సింహవాహినీ మహంకాళి అమ్మవారి బోనాలు,జూలై,23న చార్మినార్‌లోగల చారిత్రాత్మకమైన శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి బోనాలు, మిగిలిన దేవాలయాల్లోకూడ బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో అంతర్జాతీయ బొల్లి మచ్చల నివారణ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్







సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అంతర్జాతీయ బొల్లి మచ్చల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉస్మానియా ఆసుపత్రిలో చర్మ వ్యాధుల ఆధ్వర్యంలో వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,ఉద్యోగులుకల్సి ప్రత్యేకంగా ఆసుపత్రి ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ పాల్గొని,ఈ వ్యాధి గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించి,అనంతరం ప్రసంగించారు. ఆసుపత్రి చర్మ వ్యాధుల విభాగం అధిపతి ప్రొ.డా.భూమేష్‌కుమార్, సుధీర్ ,అరుణ,తెలంగాణ స్టేట్ మెడికల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్,ఆర్.ఎం.ఓ.లు జయకృష్ణ, కవితలతోపాటువివిధ విభాగాలకు చెందిన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యకరమైన జీవనశైలి : జగదీశ్వర్ గౌడ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్ చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ల క్రీడోత్సవం 2025 లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన జీవనశైలి, స్నేహభావం, నాయకత్వ విలువలను ప్రోత్సహించేందుకు నిర్వహించబడిందన్నారు. గెలుపు లేదా ఓటమికంటే పాల్గొనడం గొప్పది అనే సందేశాన్ని ఈ క్రీడలు అందిస్తున్నాయన్నారు. ఆటలో స్ఫూర్తి మిన్న, విజయం కన్నా విలువైనది అని పేర్కొన్నారు.

# లాలాగూడలోని సెంట్రల్ హాస్పిటల్‌లో కార్డియాక్ క్యాత్ ల్యాబ్ ప్రారంభం

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: లాలాగూడలోని సెంట్రల్ హాస్పిటల్‌లో కార్డియాక్ క్యాత్ ల్యాబ్, అడ్వాన్స్‌డ్ కార్డియాక్ యూనిట్‌ను శ్రీ. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మలా రాజారాంబీ హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ బీ సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఐ. శివ నాగ ప్రసాద్‌బీ సెంట్రల్ హాస్పిటల్ చీఫ్ స్టాఫ్ సర్జన్ 1 (కార్డియాలజిస్ట్) డాక్టర్ ఎన్వీబీకే సాయిబీ సెంట్రల్ హాస్పిటల్ చీఫ్ స్టాఫ్ సర్జన్ 2 డాక్టర్ కృష్ణవేణి, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు , ఇతర సీనియర్ అధికారులు, వైద్యులు ఆసుపత్రి సిబ్బంది, గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు మరియు రిటైర్డ్ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

ఈ నూతన కార్డియాక్ క్యాత్ ల్యాబ్లో గుండె సంబంధిత యాంజియోగ్రామ్‌లు, యాంజియోప్లాస్టీలు వంటి కీలకమైన ప్రక్రియలను నిర్వహించడానికి వీలు కల్పిస్తూ హృద్రోగులకు సకాలంలో చికిత్సను అందించుటకు ఉపయుక్తంగా ఉంటుంది. అడ్వాన్స్‌డ్ కార్డియాక్ యూనిట్‌లో ఆధునిక కార్డియాక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐ.సి.యూ), కార్డియోథొరాసిక్ ఆపరేషన్ థియేటర్(ఓ.టి) ఒకే చోట ఉండడం వలన పూర్తిస్థాయి కార్డియాక్ సంరక్షణను అందజేస్తాయి.

ఈ అడ్వాన్స్‌డ్ కార్డియాక్ యూనిట్ ప్రారంభంతో లాలా గూడలోని సెంట్రల్ హాస్పిటల్ భారతీయ రైల్వేలలో క్యాత్ ల్యాబ్ కలిగి ఉన్న నాల్గవ ఆసుపత్రిగా నిలిచింది. రైల్వే లబ్దిదారులకు ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులలో అత్యవసర చికిత్సను అందించేందుకు ఎంతోగానో ప్రయోజనకారిగా ఉంటుంది. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, రైల్వే ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ఈ కొత్త సౌకర్యం ఒక ప్రధాన అడుగు అని అన్నారు. సకాలంలో గుండె సంబంధిత సంరక్షణ ప్రాణాలను కాపాడుతుందని, ఈ చొరవ దక్షిణ మధ్య రైల్వేకు తన సిబ్బంది శ్రేయస్సు పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

## వారాహి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేటలో వెలసినటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో గురువారం నుంచి పది రోజులు వారాహి నవరాత్రులు అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ నవరాత్రి పూజల్లో ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, అమ్మవారి దగ్గర గ్రామ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని లోక కళ్యాణం కోసం పూజా కార్యక్రమాన్ని దీప ప్రజ్వలన చేసి, అమ్మవారి మూలమంత్ర హోమం నిర్వహించారు. భక్తులు వేలాదిగా పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదాలు అందుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సత్యం స్వామి వారి ఆధ్వర్యంలో వేదమూల మంత్ర హోమాదులు జరిగాయి.

## దేశ వ్యాప్త సమ్మె నోటీసును కమిషనర్ కు అందజేసిన వామపక్ష కార్మిక సంఘాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత దేశ వ్యాప్తంగా జులై 9న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన నోటీసును గురువారం వామపక్ష కార్మిక సంఘాలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షబ్బీర్ అలీకి ఇవ్వడం జరిగింది. నోటీసుతో పాటు కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ మూడో సారి భారత దేశ ప్రధానిగా ఎన్నికైన తరువాత దేశ వ్యాప్తంగా వున్న ప్రభుత్వ సంస్థలను ప్రవేటికరణ చేసి ఆదాని, అంబానీలకు దోచిపెట్టే పనిలో భాగంగా దేశ వ్యాప్తంగా కార్మికుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని, వాటిని నిరసిస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు బదులుగా 4 లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు ప్రతి సంవత్సరం ఇచ్చే సబ్బులు, చెప్పులు, నూనె డబ్బులు, బట్టలు, చేతికి వేసుకునే గ్లౌజులు , రైన్కోట్లు, వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దేశ సమ్మె అల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక నాయకులు రవి, పెంటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బస్తిలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారం, సుభాష్ చంద్రబోస్ నగర్ – ఎ లో కాలనీవాసుల విన్నపం మేరకు గణేష్ టెంపుల్ నుండి చిల్లా వరకు, బస్వరాజ్ ఇంటి నుండి చాన్ ఇంటివరకు, శ్రీను ఇంటి నుండి చిల్లావరకు, ట్రాన్స్ఫార్మర్ నుండి చంద్రగిరి బార్డర్ వరకు 38 లక్షలతో సీసీ రోడ్లు సాంక్షన్ అయినందున ఆయా బస్తిలను గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. అనంతరం బస్తీవాసుల సమస్యను సత్వరగా పరిష్కారించినందుకు కూన శ్రీశైలం గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ –ఎ లో కాలనీవాసులు రోడ్ల సమస్యతో ఇబ్బందిపడిన ఏ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ సమస్య తన దృష్టికి రాగానే సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బలరాం, జహంగీర్ భాయ్, పద్మా, గుమస్తా మధు, అభేద్, గట్టయ్య, దేవిద్ రాజు, నాగరాజు, జర్జ్, రఘువీర్ రెడ్డి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి'




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేసి మావోయిస్టులతో కేంద్రప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది.ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ ప్రదర్శన నిర్వహించారు.ఈటీనరసింహ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి అమిత్ షా చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాసంక్షేమానికి పాటుపడాలని ఆయన కోరారు.సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్,చందునాయక్,చంద్రమోహన్‌గౌడ్, శ్రీకాంత్,ధర్మేంద్ర ,మారుపాక అనిల్,పాషా,మాజీద్,గణేష్ ,అరుణ,వంశీ,నర్సింగరావు,సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ .ఛాయాదేవి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ లోని సమస్యలకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీ లోని క్రిష్ణ సాయి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీ లోని క్రిష్ణ సాయి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్వయంగా కాలనీలో పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలి పోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తిచేస్తామని, మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, కృష్ణ సాయి అపార్ట్మెంట్ అసోసియేషన్ వాసులు శేషు, బాలమురళి, సుధీర్, నవీన్, సంజయ్ కర్టిక్ తదితరులు పాల్గొన్నారు.

## థామస్ కుక్ %-% ముత్తూట్ గ్రూప్ వ్యూహాత్మక భాగస్వామ్యం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రముఖ ఫారెక్స్ సేవల సంస్థ థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్ తన బోర్డర్‌లెస్ ట్రావెల్ కార్డ్, స్టడీ బడ్డీ కార్డుల విస్తరణ కోసం ముత్తూట్ గ్రూప్ ఫారెక్స్ విభాగంతో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ముత్తూట్ గ్రూప్ దేశవ్యాప్తంగా కలిగి ఉన్న 7,000 పైగా శాఖల నెట్‌వర్క్ ద్వారా ఈ ప్రీపెయిడ్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, 43 ఫుల్ ఫ్లెడ్జ్ ఫారెక్స్ శాఖలు సహ మెట్రోలు, మినీ మెట్రోలు, టైర్ 2–4 నగరాల్లో ఈ సేవలు మరింత విస్తరించనున్నాయి. విదేశీ ప్రయాణికులు మరియు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, సౌకర్యవంతంగా డిజిటల్ చెల్లింపులను ఈ కార్డులు అందించనున్నాయి. ఈ సందర్భంగా థామస్ కుక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ దీపేష్ వర్మ మాట్లాడుతూ "మా వినియోగదారులకు మరింత అందుబాటులో ఉండేలా, ఈ భాగస్వామ్యం ద్వారా మెట్రో లాంటి ప్రధాన నగరాలతో పాటు ప్రాదేశిక మార్కెట్లకూ మా సేవలను విస్తరిస్తున్నాము" అని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా ఫారెక్స్ సేవల రంగంలో మరో కీలక ముందడుగు వేసిన థామస్ కుక్, భారత్‌లో అంతర్జాతీయ ప్రయాణం, విదేశీ విద్యకు మరింత బలాన్ని చేకూర్చేలా ప్రయత్నిస్తోంది.

## కనకాల కట్టమైసమ్మ బోనాలు ప్రారంభం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కనకాల కట్టమైసమ్మ బోనాల కార్యక్రమం మొదలైంది. ఈ బోనాల వేడుకలో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీఆర్ఎస్‌నేత జైసింహ తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్ల మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి : డాక్టర్ దాసి నాగరాజు



కొంపల్లి, మేజర్ న్యూస్ః ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. 2014లో దేశ ప్రజలు చారిత్రక నిర్ణయం తీసుకుని బీజేపీని గెలిపించి నరేంద్ర మోడీని ప్రధాని పదవికి ఎన్నుకున్నారని, అప్పటి నుంచి 11 సంవత్సరాలుగా ఆయన అహర్నిశలు ప్రజల అభివృద్ధికి, దేశ గౌరవం పెంపునకు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ఈ కాలాన్ని "సుశాసన యుగం" అని నిశ్చయంగా చెప్పవచ్చు. నరేంద్ర మోడీ ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, గజగజలాడే రాజకీయ వాతావరణంలో దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప నాయకుడు. ఆయన నాయకత్వంలో సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదం కార్యరూపం దాల్చింది. మౌలిక సదుపాయాల్లో విప్లవాత్మక మార్పులు, భారత్మాల, సాగర్మాల ప్రాజెక్టులు %-% రోడ్లు, నౌకాశ్రయాల అభివృద్ధి, ఉజ్వల యోజన, మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, హర్ ఘర్ జల్, స్వచ్ఛ భారత్ మిషన్, పరిశుభ్రత, తాగునీటి వినియోగం, ఉజ్వల్ స్కీమ్, సౌభాగ్య యోజన, విద్యుతీకరణ, డిజిటల్ ఇండియా టెక్నాలజీని ప్రజల ముంగిటకి తీసుకువచ్చారు. డిజిటల్ ఇండియా ఉద్యమం ద్వారా గ్రామాలకూ ఇంటర్నెట్ సేవలు, ఆధార్ ఆధారిత సేవలు, యూపీఐ పేమెంట్స్ ద్వారా పారదర్శకత, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు. ఆత్మనిర్భర్ భారత్ స్వయంపూర్ణత దిశగా కోవిడ్ సమయంలో దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వడం, వాక్సిన్ తయారీ, పీపీఈ కిట్ల ఉత్పత్తి, అగ్రికల్చర్ నుంచి డిఫెన్స్ వరకూ స్వావలంబన ప్రోత్సహించడంలో మోడీ దూరదృష్టి స్పష్టంగా కనిపించింది. జన్ ధన్ యోజన ద్వారా దేశం సుమారు రూ. 70 కోట్ల మందికి బ్యాంక్ ఖాతాలు, తద్వారా రూ. 44 లక్షల కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో లంచాలకు అవకాశం ఇవ్వకుండా పంపించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 50 కోట్ల మందికి ఆరోగ్య భీమా, ముద్రా యోజన ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్, ఈ-శ్రమ్ పోర్టల్, అంతర్జాతీయ యోగ దినోత్సవం ఏర్పాటు, ప్రపంచ నాయకులతో బలమైన సంబంధాలు, ఇజ్రాయేల్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, గల్ఫ్ దేశాలతో బంధాలు, చైనాకి ఎదురుగా గట్టి స్థానం, పాకిస్తాన్ ఉగ్రవాదానికి ఆపరేషన్ సింధూర్ తో ధీటైన సమాధానం, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత విజయం, చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్1, విక్రమ్ సారాభాయ్ స్పేస్ పోర్ట్, ఇస్రో, డీఆర్డీవో వంటి సంస్థలకు ప్రోత్సాహం, 5జీ టెక్నాలజీ ఆవిష్కరణ, ఆర్థిక రంగ సంస్కరణలు, జీఎస్టీ, డిజిటల్ పేమెంట్ ప్రోత్సాహం, నో మినిమం బ్యాలెన్స్ ఖాతాలు, బ్యాంకుల విలీనాలు, ఎన్బీఎఫ్సీ సంస్కరణలు, ప్రపంచంలో 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. భద్రత, ఉగ్రవాద నిరోధం, పుల్వామా దాడికి బలాకోట్ ప్రతీకారం, 370 అధికారం రద్దు %-% కాశ్మీర్ లో ఒకే భారత చట్టం, సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు %-% దేశ భద్రతపై దృష్టి. నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో భారత్ అభివృద్ధి పథంలో ముమ్మరంగా దూసుకుపోయింది. ఒక సామాన్య వ్యక్తి ప్రధానిగా మారి, దేశాన్ని గౌరవపూరిత స్థానానికి తీసుకెళ్లిన ఆదర్శ నాయకుడు నరేంద్ర మోడీ. ఆయన పాలనలో దేశానికి స్థిరత, అభివృద్ధి, గౌరవం లభించాయి. ఈ 11 ఏళ్ల సుపరిపాలన భారత రాజకీయ చరిత్రలో ఒక బంగారు అధ్యాయంగా నిలిచిపోతుంది. జై హింద్! జై భారత్! జై బిజెపి. వందే మాతరం!



# ముప్పా సుబ్బయ్య సేవలు అద్భుతం



- నిస్వార్థంగా సమాజానికి సేవలు అందించారు
- ఆయన లేని లోటు తీర్చలేనిది
- సేవా కార్యక్రమాలు మొదలు ధార్మిక కార్యక్రమాల వరకు ఆయన సేవలు
- నిరుపేదలకు ఆపన్న హస్తం అందించిన సుబ్బయ్య
- ముప్పా సుబ్బయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్: సామాజిక సేవా కార్యక్రమాల నిర్మాత ధార్మిక కార్యక్రమాల ప్రదాత ముప్పా సుబ్బయ్య సేవలు చిరస్మరణీయమని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ అన్నారు. ముప్పా సుబ్బయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరికపూడి గాంధీ మాట్లాడుతూ ముప్పా సుబ్బయ్య సమాజానికి నిస్వార్థంగా సేవలందించారని కొనియాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ నిరుపేదలకు అండగా ఉన్నారని అన్నారు. సేవా కార్యక్రమాలు మొదలు ధార్మిక కార్యక్రమాల వరకు ముప్పా సుబ్బయ్య అందించిన సేవలు ఎంతో గొప్పవని అన్నారు. ముప్పా సుబ్బయ్య ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు, కార్యక్రమంలో ముప్పా సుబ్బయ్య ధర్మపత్ని ముప్పా పద్మజ, కుమారుడు ముప్పా సాయి వెంకట కార్తీక్, కోడలు ముప్పా సాయి శ్రీ, రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, జనసేన నాయకులు ఉమ్మారెడ్డి ప్రేమ కుమార్, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు ఉప్పల పద్మ చౌదరి, షేక్ సత్తార్, టిఆర్ఎస్ నాయకులు సాయిబాబా చౌదరి, చైతన్య భారతి కల్చరల్ అసోసియేషన్ నాయకులు కట్టా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 4న 'జురాసిక్ వరల్డ్: రీబర్త్' విడుదల



మాదాపూర్, మేజర్ న్యూస్ : ప్రపంచ సినీ అభిమానుల్ని ఉత్కం ఠభరితంగా కట్టిపడేసిన జురాసిక్ సిరీస్‌కి కొత్త అధ్యాయం ప్రారం భమయ్యేందుకు సిద్ధమైంది. 'జురాసిక్ వరల్డ్: రీబర్త్' పేరుతో జూలై 4, 2025న భారతదేశంలో విడుదలవుతుండగా, ప్రపంచవ్యాప్తంగా జూలై 2 నుంచే థియేటర్లలో సందడి చేయనుంది. యూనివర్సల్ పిక్చర్స్ నిర్మాణంలో, వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ద్వారా పంపిణీ అవుతున్న ఈ చిత్రం ఈమె? అవార్డు గ్రహీత గారెత్ ఎడ్వర్డ్స్ దర్శకత్వంలో రూపొందింది. ఈ సినిమాలో స్కార్లెట్ జొహాన్సన్, జోనాథన్ బెయిలీ, మహర్షలా అలీ వంటి ప్రముఖ తారాగణం నటిస్తున్నారు. ఆధునిక విజువల్స్, ఉత్కంఠభరిత కథనంతో ఈ చిత్రం డైనోసార్ ప్రపంచంలోకి కొత్త దారులు తెరచేలా చేయనుందని చిత్రబృందం తెలిపింది. 'జురాసిక్ డొమినియన్' తర్వాత మళ్లీ డైనోసార్‌లు మానవ జీవితాల్ని ప్రభావితం చేసే విధంగా ఒక కొత్త కథనం బలంగా చిత్రీకరించబడింది. కథ ప్రకారం భూమధ్యరేఖ సమీపంలోని ఒక రహస్య ద్వీపంలో మానవ జాతికి మార్గనిర్దేశం చేసే ఔషధ రహస్యాన్ని భద్రపరచిన భారీ డైనోసార్‌ల చుట్టూ కథ తిరుగుతుంది. వీటిని పట్టుకునే కీలక మిషన్‌కి నాయకత్వం వహించేది పాలియోంటాలజిస్ట్ డాక్టర్ హెన్రీ లూమిస్ (జోనాథన్ బెయిలీ), అతడికి తోడుగా ఉండేది గూఢచారి జోరా బెన్నెట్ (స్కార్లెట్ జొహాన్సన్). వీరి ప్రయాణంలో ఒక సాధారణ కుటుంబం అనుకోకుండా చిక్కుకుపోతుంది. వారి పడవ ఓడిపోవడంతో, ఆ ద్వీపంలో ఆ కుటుంబం ధైర్యంగా పోరాడాల్సిన పరిస్థితులు తలెత్తతాయి. ఈ చిత్రంలోని డంకన్ కిన్‌కైడ్ పాత్ర పోషించిన మహర్షలా అలీ మాట్లాడుతూ "నా కూతురు చూస్తూ ఆనందించే చిత్రంలో భాగమవడం నాకు గర్వంగా ఉంది. ఇది నా నటనా జీవితంలో ఒక కొత్త కోణం. డంకన్ పాత్ర చాలా ప్రత్యేకమైనది. సముద్రపు దొంగలా ఉంటూ, మంచితనంతో నడుచుకుంటూ ముందుకు సాగే ఓ బలమైన పాత్ర" అని తెలిపారు. ఈ సంవత్సరం ప్రేక్షకులను థ్రిల్లింగ్ ప్రపంచంలోకి తీసుకెళ్లే ఈ చిత్రం విజ్ఞానంతోపాటు భావోద్వేగాల మేళవింపుతో కూడిన వినూత్న అనుభవాన్ని అందించనున్నట్లు సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. జురాసిక్ వరల్డ్: రీబర్త్ తేదీ: జూలై 4, 2025 స్థలం: థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల ప్రధాన తారాగణం: స్కార్లెట్ జొహాన్సన్, జోనాథన్ బెయిలీ, మహర్షలా అలీ దర్శకత్వం: గారెత్ ఎడ్వర్డ్స్

## ఘనంగా మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి జన్మదిన వేడుకలు గురువారం నాయకులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా నిజాంపేట్ గ్రామంలోని వివిధ దేవాలయాలలో నగేష్ చారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి, స్వామివారి ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మాజీ కోఆప్షన్ నెంబర్ తలారి వీరేష్ ముదిరాజ్, ముక్క దేవేందర్ గుప్తా, తలారి సాయి ముదిరాజ్, బోర్ర గోపాల్ ముదిరాజ్, కొండూరు నాగేశ్వరరావు, కూరగాయల సంతోష్, పైడిమర్రి రమేష్, సురేష్ గుప్తా, మురలీకృష్ణ, నిజాంపేట్ గ్రామ నాయకులు, అభిమానులు పాల్గొని పూల బొకేలు అందజేసి, శాలువాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేసారు.

# కానిస్టేబుల్ వితరణ ఆదర్శ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : తన కవల పిల్లల మొదటి పుట్టినరోజు సందర్భంగా మార్కెట్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె. రవి బుధవారం నైటింగేల్ హోమ్ ఫర్ బాయ్స్ పిల్లలకు అల్పాహారంతో పాటు నోట్‌బుక్‌లు, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. మార్కెట్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, సహచర సిబ్బంది, విద్యుత్ విభాగం ఏడీ శివ దుర్గా ప్రసాద్, ఎస్బీఐ మొహంతి ఈ పంపిణీలో పాల్గొన్నారు. కవల పిల్లలు రుద్రసేన, ఇంద్రసేనలకు హోం లోని పిల్లలు శుభాకాంక్షలు తెలపడంతో పాటు, తండ్రి రవికి కృతజ్ఞతలు తెలిపారు. తన తనయుల జన్మదినాన్ని పురస్కరించుకొని పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన రవిని ఇన్ స్పెక్టర్ రాంచందర్ తో పాటు రాణా ఎస్సైలు, సహచర సిబ్బంది అభినందించారు. ఇది అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు.

# బోరబండలో బీజేపీ నేతల పర్యటన

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



ఎర్రగడ్డ. మేజర్‌న్యూస్.. మౌలిక వసతుల సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకవెళ్ళి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం లభించే విధంగా కృషి చేస్తామని బీజేపీ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారు. బీజేపీ పార్టీ బోరబండ డివిజన్ అధ్యక్ష్యులు కొత్త వెంకటేష్ ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో పాదయాత్ర చేస్తు ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై హారా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైనేజి పైప్‌లైన్ పనులు ఆగిపోయిన చోట తీసిన గోతులను అలాగే వదిలి వేయడం కారణంగా వాహనదారులు, పాదచారులు ఇక్కట్లు పడుతున్నారు అలాగే అనేక చోట్ల మురుగు నీరు రోడ్లపై పారుతున్న సమస్యలతో స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపడంతో పాటు స్మశాన వాటికలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఇవి కాకుండా బోరబండ నుండి మాదాపూర్‌కు వెళ్ళడానకి పాదచారులు ఉపయోగిస్తున్న రోడ్డును మూసివేయడం, అంగన్‌వాడి కేంద్రంలో వంటశాల ఏర్పాటు, ఎన్ఆర్ఆర్‌పురంలో సీతారామాంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి లాంటి అనేక సమస్యలపై స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నెలకొన్న సమస్యలను త్వరలో సంబంధిత శాఖ అధికారుల దృషికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని అక్కడ ఉన్న ప్రజలకు లంకాల దీపక్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ నిధుల ద్వార ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన పవర్ బోరును లంకాల దీపక్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొలను సత్యనారాయణ, అట్లూరి రామకృష్ణ , షర్మిలా జాదవ్, కృష్ణ మోహన్, టీ.కృష్ణ , సీతాచారి, అనుప్, మన్మధ, శ్రీనివాస్, చంద్రశేఖర్, వినోద్, మల్లేష్ , విజయలక్ష్మి, ధనలక్ష్మి, కృష్ణ , సుబ్బరాజు, శంకర్, గంజి భాస్కర్, విజయ్, శివ, బోస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.